www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 227 మంగళవారం, మే 12, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## అభివృద్ధికి కేంద్ర సహకారం
# తప్పనిసరి


2లో

- రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళతామని మోడీ అన్నారు
- రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరాం
- రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం
- బిజెపిని ఓడించి సిఎం అయిన వ్యక్తిని నేను
- బిజెపి అంటే..బ్రిటిష్ జనతా పార్టీ
- విభజించు పాలించడం బిజెపి రాజకీయం
- సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం
- జెమిని సర్కస్‌లా బిజెపి ఎన్నికల విధానం
- మోడీ పాలనాను భవ రాహిత్యంతో దేశానికి నష్టం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

## తమిళనాడు సిఎం విజయ్
# ఆదర్శం

● స్టాలిన్, వైకోల ఇంటికి వెళ్లి వారితో భేటీ ● మర్యాదపూర్వకంగా కలుసుకున్న సిఎం ● ఎమ్మెల్యేగా సోమవారం అసెంబ్లీలో ప్రమాణం




**చెన్నై, మే 11 :** తమిళనాడు కొత్త సీఎం విజయ్ – మాజీ సీఎం ఎంకే స్టాలిన్ తో భేటీ అయ్యారు. టీవీకే చీఫ్ సోమవారం డీఎంకే అధినేత నివాసానికి వెళ్లి కలిశారు. స్టాలిన్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు. ఈ నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఖజానాను గత డీఎంకే ప్రభుత్వం ఖాళీ చేసిందని ఇప్పటికే విజయ్ ఆరోపించారు. దీనికి స్టాలిన్ కూడా బదులిచ్చారు. అప్పులు పరిమితికి లోబడే ఉన్నాయన్నారు. కొవిడ్ లాంటి విపత్తును ఎదుర్కొని, నిధులు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టించిన భాజపాను తట్టుకుని దీటుగా నిలబడ్డామని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరిద్దరు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించు కుంది. టీవీకే విజయ్ నేతృత్వంలో ఆదివారం తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మే 13న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో బలపరీక్ష ఎదుర్కోనుంది. మరోవైపు నేడు కొత్తగా ఎన్నికైన

మిగతా2లో...

## గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

- రేవంత్ డైరెక్షన్‌లోనే కూల్చివేతలు
- కూల్చిన ఆలయం వద్ద పరిశీలించిన హరీష్ రావు



**వరంగల్,మే 11 :** లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక

మిగతా2లో...

## రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

● అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మాటలెందుకు..? ● ప్రధాని పర్యటనపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే 11** ప్రధానమంత్రి మోదీ తెలంగాణకు వచ్చి అభివృద్ధికి నిధులేమీ ఇవ్వకుండా పెట్రోల్, బంగారం, వంట నూనె వాడవద్దని చెప్పి వెళ్లారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. తెలంగాణకు ప్రధాని వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ అభివృద్ధికి నిధులేమీ ప్రకటించకుండా పెట్రోల్, డీజిల్ వాడవద్దు.. బంగారం కొనవద్దు.. వంట నూనె వాడవద్దు అని చెప్పడం ప్రధాని హోదాకు తగదని అన్నారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. వేలాది కార్లతో రోడ్ షో చేసిన మోదీ ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయాందోళనలు కలిగించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ దర్యాప్తు చేయాలని భాజపా నేతలు గతంలో డిమాండ్ చేశారని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం

మిగతా2లో...

## మే నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల
# యూరియా బఫర్ స్టాక్

- రామగుండం ఎరువుల కర్మాగారం నుండి 90 శాతం సరఫరా చేయాలి
- రైతులకు నానో యూరియాపై కంపెనీలు కూడా అవగాహన కల్పించాలి
- రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్ మార్గదర్శకంగా కేంద్రం సరికొత్త యాప్
- ఎరువుల కంపెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష



**హైదరాబాద్,మే 11 :** జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో వరి నాట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, మే నెలాఖరు నాటికి కనీసం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన యూరియా ను అత్యవసరంగా రాష్ట్రానికి తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా, నిల్వలు మరియు నానో యూరియా వినియోగంపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత / జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం

మిగతా2లో...

## గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్


2లో

## గోదావరి పుష్కరాల్లోపు పోలవరం
# పూర్తి చేయండి

- పోలవరం పెండింగ్ అంశాలను పరిష్కరించండి
- తొలిదశ నిర్మాణాలను పూర్తి చేయడానికి సహకరించండి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌ను కోరిన సిఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ, మే 11 :**పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. 2027 గోదావరి పుష్కరాల్లోపు ప్రతిష్ఠాత్మక పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీలో పర్యటించారు. మిగతా2లో...

## రాష్ట్రంలో పెట్టుబడుల
# ఆకర్షణకు కృషి

- పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ఆస్తకి
- పరిశ్రమల శాఖ అధికారులతో సిఎస్ సమీక్ష



**హైదరాబాద్, మే 11 :** తెలంగాణ రైజింగ్ –2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించ డానికి పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి. ఆదేశాల మేరకు పరిశ్రమలశాఖ అధికారు లతో, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లతో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్క ర్ రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలశాఖపై

మిగతా2లో...

## బండి కుమారుడి కేసుపై
# సిఎం సీరియస్

- విచారణకు డిజిపిని ఆదేశించిన రేవంత్
- సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు


2లో


2లో

## కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం

- కనీస వేతన సవరణపై సబ్‌కమిటీ భేటీలో భట్టి

# అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

**హైదరాబాద్, మే 11 :** రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్‌ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్‌ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని... కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగు తున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు. అలాగే తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రధాని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నోసార్లు కలిసినా.. కేంద్రం నుంచి ఆశించిన మద్దతు రాలేదని, 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికలు ప్రధానికి వివరిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేంద ప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పార్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్‌లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.

# రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన 12 ఏళ్లలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఆర్‌ఆర్‌ఆర్ నిధులు, మెట్రో నిధులు, రేడియల్ రోడ్లు, గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు సహా రాష్ట్రానికి కావాల్సిన అభివృద్ధి అంశాలపై తెలంగాణలోని 8 మంది భాజపా ఎంపీలు.. ఒక్క వినతిపత్రమైనా ఇచ్చారా? అని మంత్రి నిలదీశారు. బీసీ హక్కులు, దేవాలయాల అభివృద్ధి, క్యూర్ ఏరియా అభివృద్ధి వంటి కీలక అంశాలపై తెలంగాణ భాజపా నేతలు మాట్లాడటం లేదని మంత్రి విమర్శించారు. రాహుల్ సూచనలతో తెలంగాణలో కులగణన నిర్వహించామని, జనగణనలో బీసీ కులాల వివరాలు చేర్చాలని కేంద్రాన్ని కోరినా మోదీ సర్కార్ స్పందించడం లేదని మంత్రి పొన్నం ఆరోపించారు. బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో కేంద్ర మంత్రి హోదా ఉపయోగించి విచారణ అడ్డుకోవద్దన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలని, దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

# గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అలాగే, పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీకి సంబంధించిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చర్చించారు. ఈ క్రమంలోనే సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే తాను స్వయంగా ఐదుసార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించి నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 2026 ఏప్రిల్ 2వ తేదీ నాటికి కొత్త డయాఫ్రామ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని, గ్యాప్ 1, గ్యాప్ 2లలో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగు తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్ లో ఉందనే కారణంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించు కోవాలని కేంద్ర జలశక్తి మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. దీనివల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేశారు. సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచినట్లు వివరించారు. ప్రస్తుతం కుడి కాలువ 95 శాతం మేర.. ఎడమ కాలువ పనులు 78 శాతం మేర పూర్తి అయ్యాయని తెలిపారు. కాలువల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీయింబర్స్ చేయాలని జలశక్తి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు తదుపరి పనులకు సంబంధించి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి సీంచాయి యోజన కింద ఏపీలోని వివిధ పథకాల పునరుద్ధరణ, ఆధునికీకరణకు నిధులు మంజూరు కోరుతూ లేఖ ఇచ్చారు. హర్ ఖేత్ కో పానీ కార్యక్రమంలో భాగంగా చెరువులు, కుంటల మరమ్మతులు, పునరుద్ధరణ ,ఆధునికీకరణ, కాలువల పూడిక తీత, గట్ల బలోపేతం లాంటి పనులు చేయాల్సి ఉందన్నారు. ఏపీ వ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణ కోసం రూ.285 కోట్ల నిధులను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ ఆలమట్టి ఎత్తు పెంచే అంశంపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయొద్దని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆనకట్ట ఎత్తును 519.60 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచితే ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని.. ఎలాంటి సాంకేతిక, పాలనా పరమైన అనుమతులు మంజూరు చేయొద్దని సీఎం చంద్రబాబు సూచించారు. అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ ఫేజ్–ఎఎఎ కింద భూసేకరణ ఇతర సన్నాహక పనులు చేయకుండా కర్ణాటకను ఆదేశించాలని, సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ యథాతథ స్థితిని కొనసాగించాలని కోరారు. రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల దాహార్తిని తీర్చే పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. గోదావరి నుంచి సముద్రంలోకి వృథాగా పోయే 200 టీఎంసీల వరద జలాలను మళ్లించేలా పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతున్నట్లు వెల్లడించారు. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. ఏపీ నీటి అవసరాలకు అనుగుణంగా 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనికి అవసరమైన భూసేకరణ కోసం ఒడిశాను ఆదేశించాల్సిందిగా

# రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆస్తకి చూపుతున్నారని, ఆ దిశలో పరిశ్రమలశాఖ అధికార యంత్రాంగం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని, తగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎం.ఒ.యు.లతోపాటు పెట్టుబడి దారులకు అవసరమైన ఇతర మౌలిక వసతులను సమకూర్చాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలతోపాటు ఆయా రంగాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా పెట్టుబడుదారులకు తెలియపరిచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాలని సిఎస్ తెలిపారు. భారీ పెట్టుబడులతో పాటు స్థానిక యువతకు అధిక స్థాయిలో ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఫార్మా రంగం, చేనేత ఉత్పత్తులు, టెక్స్ టైల్ పార్కులు, ఐటి పరిశ్రమలు, డేటా సెంటర్లు, డ్రైపోర్టులు సంబంధిత రంగాల్లో పారిశ్రామికవేత్తలు భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారని, తెలంగాణ రైజింగ్ -2047 విజన్ కు వారు ఆకర్షితులవుతున్నందున అధికార యంత్రాంగం కూడా తగు కార్యాచరణ ప్రణాళికతో వారిని ప్రోత్సహించాలన్నారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ తదితర ఐటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారని అధికారులు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, డెయిరీ ఉత్పత్తుల రంగంలో కూడా పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పెట్టుబడులతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని అధికారులు అన్నారు.

# మే నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో 1.46 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో పాటు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ మరియు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ 2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, కేంద్రం 10 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందన్నారు. ఆ కేటాయింపుల ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నులు, జూలై మరియు ఆగస్టు నెలల్లో నెలకు 1.50 లక్షల మెట్రిక్ టన్నులు, సెప్టెంబర్‌లో 1 లక్ష మెట్రిక్ టన్నుల సరఫరా ఉంటుందని కేంద్రం తెలిపిందన్నారు. ఏప్రిల్ నెలలో కేటాయించిన 2 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.53 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి చేరాయని, మే నెలలో ఇప్పటివరకు 48,985 మెట్రిక్ టన్నులు అందాయని అధికారులు వివరించారు. ‡రాష్ట్రంలోనే ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే యూరియాలో కనీసం 90 శాతం తెలంగాణ అవసరాలకే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్ర వనరులను వినియోగించి ఇక్కడే ఉత్పత్తి జరుగుతున్న యూరియా, రాష్ట్ర రైతులకు అవసరమైన సమయంలో అందకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ అంశంపై రామగుండం ఎరువుల కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. గత నెలలో కేటాయింపుల మేరకు సరఫరా చేయని కంపెనీలు, మిగిలిన పరిమాణంతో పాటు ఈ నెల కోటాను కూడా సమయానికి సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. రేక్ పాయింట్లకు చేరిన యూరియాను జిల్లాలకు తరలించే ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని, హ్యాండ్లింగ్ మరియు రవాణాలో నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను హోల్ సేల్ మరియు రిటైల్ లో ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర యూరియా యాప్ ను మార్గదర్శకంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎరువులను అందించేందుకు ఒక సరికొత్త యాప్ ను తీసుకువస్తుందని మంత్రి అన్నారు.

# తమిళనాడు సిఎం విజయ్ ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. సిఎం విజయ్ ముందుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. నిన్న మంత్రిగా ప్రమాణం చేసిన యువనేత కీర్తన.. నేడు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. ఎలక్షన్ సర్టిఫికేట్‌ను తీసుకురాక పోవడమే అందుకు కారణం. తర్వాత వెనక్కి వెళ్లిన ఆమె దానిని తీసుకొచ్చి, సమర్పించడంతో ఎట్టకేలకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఇకపోతే సాధారణ స్థాయి నుంచి వచ్చానంటూ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకార కార్యక్రమం నుంచి నిరాడంబరతను చాటుకుంటున్న విజయ్ వరుస ప్రశంసలు అందుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. చెన్నైలోని ఎండీఎంకే చీఫ్ వైకో ను సోమవారంనాడు ఆయన నివాసానికి వెళ్లి విజయ్ కలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ఫోటోలు దిగారు. వైకో ఇంట్లో పనిచేసే మహిళా సిబ్బందిని సైతం ఆత్మీయంగా పలుకరించడంతో వారు ఉద్వేగానికి లోనయ్యారు. విజయ్ నిరాడంబరతకు ఇది నిదర్శనమంటూ ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వైకో ఇంటికి వచ్చిన విజయ్‌కు ఆయన సాదర స్వాగతం పలికారు. తన కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. అనంతరం తన ఇంట్లో పనిచేసే మహిళా సిబ్బందిని పరిచయం చేస్తూ, వీరంతా విజయ్‌కు పెద్ద అభిమానులనీ, విజిల్ గుర్తుకే ఓటు వేశారని చెప్పడంతో అక్కడ అహ్లాద వాతావరణం నెలకొంది. తమ అభిమాన నటుడిని అంత దగ్గరగా చూడటంతో వారు ఉద్వేగానికి లోనయ్యారు. విజయ్ సైతం ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ఫోటోలు దిగారు. విజయ్ సాధారణ వ్యక్తిత్వం, నిరాడంబరతకు ఇది నిదర్శనమంటూ నెటిజెన్లు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. వైకో పట్ల విజయ్ సైతం తన అభిమానాన్ని చాటుకున్నారు. వైకో ప్రసంగాలు, రాజకీయ సామర్థ్యాన్ని ప్రశంసించారు. 'నేను మీ అభిమానిని' అంటూ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తొలి రాజకీయ ప్రసంగం విక్రవాండిలో చేశానని, ఆ ప్రసంగానికి ముందు తాను వైకో ప్రసంగాలను పదేపదే చూశానని తెలిపారు.

# బండి కుమారుడి కేసుపై సిఎం సీరియస్

**హైదరాబాద్, మే 11 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై నమోదు అయిన పోక్సో కేసుపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఈ మేరకు రాష్ట్ర డీజీపీని ఆదేశించారు సీఎం. కేసులో పక్షపాత ధోరణి లేకుండా విచారణ చేయాలని.. బాధితులకు న్యాయం జరగాలని సూచించారు.హైదరాబాద్ సిటీలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై పోక్సో కేసు నమోదు అయ్యింది. 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధిత కుటుంబం కంప్లయింట్ చేసింది. మే 8వ తేదీన కంప్లయింట్ చేస్తే.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్ ను ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రధాని మోదీ పర్యటన, భద్రతా ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉండటంతో ఆలస్యం అయినట్లు డీజీపీ వెల్లడించారు.

# కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం

## - కనీస వేతన సవరణపై సబ్‌కమిటీ భేటీలో భట్టి


**హైదరాబాద్, మే 11** కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు, అధికారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. శాస్త్రీయంగా కనీస వేతనాల సవరణ చేపడతామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇతర రాష్ట్రాల కనీస వేతన విధానాలపై సమీక్షిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఉండాలని కమిటీ సభ్యులు తెలిపారు. కేవలం అంకెల్లో కాదని.. వాస్తవ అవసరాలకు తగ్గట్టే వేతనాలు ఉండాలని చెప్పుకొచ్చారు. దేశంలో ఉత్తమ వేతన నమూనాలను తెలంగాణలో అమలు చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు లాభం చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. అన్నివర్గాల అభిప్రాయాలతో త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేతపై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో ఎన్నో ఆలయాలను పునరద్ధరించామని గుర్తు చేశారు. రామప్ప ఆలయానికి బీఆర్ఎస్ యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధ్వంసం చేసిన శివాలయాన్ని పునర్మిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సూదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, అరూరి రమేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 11 :**రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను లోక్ భవన్ లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కలిసారు. జూన్ 12 న పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులతో నిర్వహించే సభకు గవర్నర్ ను ఆహ్వానించారు. విద్యార్థులు పొగాకు, మద్యం ,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బాధ్యతగల పౌరులుగా ప్రవర్తించాలని సభలో సామూహిక ప్రతిజ్ఞ చేయించనున్న ప్రభుత్వం. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గతంలో సూచించిన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా. గవర్నర్ సూచన ను గౌరవిస్తు విద్యార్థులతో భారీ సభ ఏర్పాటు చేసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు ప్రభుత్వం నిర్నయించింది. గవర్రన్‌ను సిఎం ఆహ్వానించేందుకు కలిసారు.

## మోదీ సభ విజయవంతం -- తెలంగాణలో మార్పునకు సంకేతం: అత్తికారి మల్లేష్



**బాలానగర్ మే12 ( పీపుల్స్ న్యూస్):** సికింద్రాబాద్‌లో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ అశేష జనవాహిని మధ్య అత్యంత విజయవంతం కావడంపై కూకట్‌పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు అత్తికారి మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు మరియు మోదీ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో బీజేపీ సాధిస్తున్న వరుస విజయాలే ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణలో మార్పు ఖాయమని మల్లేష్ పేర్కొన్నారు. నిన్నటి సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూస్తుంటే, తెలంగాణలో తదుపరి ప్రభుత్వం బీజేపీదేనన్న స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సబ్‌కా సాథ్ – సబ్‌కా వికాస్ లక్ష్యంగా కులమతాలకు అతీతంగా 'అందరి వాడు'గా మోదీ పాలన సాగుతోందని, కేంద్ర పథకాలు ప్రతి పేదవాని గడపకు చేరుతున్నాయని కొనియాడారు. "ప్రధాని మోదీ పర్యటనలు కేవలం రాజకీయ సభలు మాత్రమే కావు.. అవి దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేసే యజ్ఞాలు. తెలంగాణలో కూడా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందుకు బీజేపీయే సరైన ప్రత్యామ్నాయమని నిన్నటి సికింద్రాబాద్ సభతో తేలిపోయింది," కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకులు అత్తికారి మల్లేష్, పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్తును మార్చడానికి బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ప్రధాని ఇచ్చిన పిలుపుతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొందని మల్లేష్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నేతృత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఔట్ స్టాండింగ్ సర్వీస్ అవార్డును అందుకున్న జీడిమెట్ల పోలీసులు.






**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 11 (పీపుల్స్ న్యూస్) :** జీడిమెట్ల పోలీసులకు తల సేమియా సొసైటీ హైదరాబాద్ వారు ఔట్ స్టాండింగ్ సర్వీస్ అవార్డు అందజేశారు. పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించినటువంటి రక్తదాన శిబిరంలో 423 యూనిట్ల రక్తాన్ని సేకరించి తద్వారా ఎంతో మంది చిన్నారులకు రక్తాన్ని అందించినందుకు గాను తల సేమియా దినోత్సవం పురస్కరించుకొని ఈ అవార్డును అందించారు. ఎక్కువ మొత్తంలో రక్త యూనిట్లను సేకరిస్తున్నటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహించినటువంటి వారికి ఈ అవార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి అత్యధిక రక్తం యూనిట్లను సేకరిస్తున్నను గాను ఈ యొక్క అవార్డు ను అందించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఈ యొక్క అవార్డు రావడానికి కారణం అయినటువంటి జీడిమెట్ల ప్రాంత ప్రజలందరికీ అలాగే ఆరోజు రక్తదానం చేసినట్టు రక్తదాతలు అందరికీ ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేయడానికి సహకరిస్తున్నటువంటి దాతలు అందరికీ ఈ యొక్క కార్యక్రమం ఈ స్థాయిలో నిర్వహించడానికి మార్గ నిర్దేశం చేసినటువంటి ఉన్నతాధికారులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అత్తాపూర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

### ఎనిమిది మంది నిందితుల అరెస్ట్.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 11 (పీపుల్స్ న్యూస్) :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహమ్మద్ హుస్సేన్ అలియాస్ వసీం హత్య కేసును అత్తాపూర్ పోలీసులు , రాజేంద్రనగర్ టాస్క్ ఫోర్స్ బృందం సంయుక్తంగా ఛేదించారు. ఈ కేసులో మొత్తం 10 మంది నిందితులను గుర్తించగా, వారిలో ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.... లంగర్ హౌస్‌లోని మెహదీ కాలనీకి చెందిన మహమ్మద్ హుస్సేన్ (24), ఏసీ టెక్నీషియన్‌గా పనిచేసేవాడు. ఈ నెల 9వ తేదీ రాత్రి పిల్లర్ నంబర్ 223 సమీపంలోని ఖుషీ ఫంక్షన్ హాల్ వద్ద నిందితులు ఇతనిపై దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన హుస్సేన్, ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మే 10వ తేదీ తెల్లవారుజామున 05:37 గంటలకు మృతి చెందారు. ప్రాథమిక దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. మృతుడికి , నిందితులకు గంజాయి సరఫరా విషయంలో పరిచయం ఉంది. గంజాయి కొనుగోలు కోసం నిందితుడు హుస్సేన్‌కు రూ. 700 అడ్వాన్స్‌గా చెల్లించాడు. అయితే హుస్సేన్ గంజాయి సరఫరా చేయకపోవడంతో పాటు, ఆ డబ్బును కూడా తిరిగి ఇవ్వకపోవడంతో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలో మే 9వ తేదీ రాత్రి సుమారు 20:25 గంటలకు నిందితులు హుస్సేన్‌ను అడ్డగించి దాడి చేశారు. అనంతరం అతడిని మరో ప్రాంతానికి తరలించి అక్కడ మళ్ళీ దాడి చేశారు. చివరకు గాయపడిన హుస్సేన్‌ను ఏజీ కాలేజీ మెయిన్ గేట్ సమీపంలో పడవేసి నిందితులు పరారయ్యారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, బాధితుడిని 108 అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సిసిటివి దృశ్యాలు , సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి, నిందితులైన కొంగల్ల ప్రశాంత్, మిట్ట జగదీష్, రామ్ రోషన్ యాదవ్, గరుడ తరుణ్ కుమార్, ఆరుకల నిఖిల్, గుల్లులోత్ రాజ్ కుమార్, కపులూరి వెంగల్ రావు అలియాస్ వెంగ , మంకాల ప్రశాంత్ అలియాస్ సోనులను అరెస్ట్ చేశారు.

ఈ కేసులో మరో ఇద్దరు నిందితుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. నేరానికి ఉపయోగించిన ఒక ఈకో ఈవి వాహనం, ఒక యాక్టివా (టీజీ 08 ఎస్ 4407), ఒక ప్యాషన్ మోటార్ సైకిల్ (ఏపీ 11 కె 3539) నిందితుల సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డీసీపీ , ఏసీపీ పర్యవేక్షణలో అత్తాపూర్ పోలీసులు ,టాస్క్ ఫోర్స్ బృందం కేవలం ఒక్క రోజులోనే ఈ కేసును ఛేదించినందుకు గాను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఈ బృందాన్ని అభినందించారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

### యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం డీఎస్పీ రవీందర్

**గోవిందరావుపేట ములుగు జ జిల్లా ప్రతినిధి మే 11( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావు పేట మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 6, 7, 8 తేదీలలో క్రీడాకారుల జట్ల నమోదు ప్రక్రియ నిర్వహించగా, నేడు 11వ తేదీన టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. పోటీలు 12 మరియు 13 తేదీల్లో కొనసాగనున్నట్లు డీఎస్పీ రవీందర్ తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇది మంచి వేదిక అని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులు కావాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, పోలీస్





శాఖతో ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి సి ఐ దయాకర్ ఎస్ ఐ తాజుద్దీన్. సభ అధ్యక్షుడు. గ్రామ పంచాయతీ సర్పంచ్ జోగనాయక్. మండల అధ్యక్షుడు వేంకట కృష్ణ. కార్మిక శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి. ఎం ఈ ఓ జి దివాకర్. ఉప సర్పంచ్ శ్రీకాంత్





స్థానిక పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సముచిత గుర్తింపు కల్పిస్తాం

### -- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**బాలానగర్ మే12 ( పీపుల్స్ న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘం కార్పొరేషన్ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బండి రమేష్ ను పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య, గ్రేటర్ హైదరాబాద్ మాజీ జేఏసీ కార్యదర్శి అశోక్ చారి కలిసి బండి రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపాశారు. తెలంగాణ రాష్ట్ర కమ్మ సంగం కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీకి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో అశోక్ చారి మాట్లాడుతూ, తాను ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ వాదులను గుర్తించి తగిన కమిటీల్లో పదవులు



కల్పించాలని బండి రమేష్ కోరారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, సీనియర్ నాయకులకు సముచిత గౌరవం దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని అన్నారు. సీనియార్టీ, పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవలను పరిగణనలోకి తీసుకొని నాయకులకు తగిన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని కూకట్ పల్లి నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, కార్యకర్తల సంక్షేమం కోసం కూడా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## ప్రధాని వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి

### -- ముఖ్యమంత్రిని పార్టీ మారమంటారా..? ఇదేనా ప్రధాని స్థాయి?
### -- నిధులు అడిగితే చిల్లర రాజకీయాలా..? తెలంగాణ ఎవరికీ తలవంచదు
### -- ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత డాక్టర్ పి. నాగిరెడ్డి తీవ్ర ఆగ్రహం

**బాలానగర్ మే12 ( పీపుల్స్ న్యూస్):** తెలంగాణ గడ్డపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు దేశ ప్రధానిగా ఉన్న వ్యక్తి హోదాకు తగినవి కావని, అవి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ 'ఏ' బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని నిధులు అడుగుతుంటే.. వాటిపై స్పందించకుండా రాజకీయ వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. "ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పార్టీ మారమని సూచించడం ప్రధాని స్థాయిని తగ్గించే చర్య. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని గౌరవించకుండా రాజకీయ లాభాల కోసం



మాట్లాడటం సమాఖ్య వ్యవస్థ ఆత్మను దెబ్బతీసే చర్య" అని అన్నారు. మన్మోహన్ సింగ్‌ను చూసి నేర్చుకోవాలి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో రాజకీయ భేదాలు పక్కనబెట్టి అన్ని రాష్ట్రాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇచ్చారని నాగిరెడ్డి గుర్తుచేశారు. గుజరాత్ రాష్ట్రానికి కూడా అప్పట్లో భారీగా నిధులు విడుదల చేశారని, నేడు చెప్పుకుంటున్న "గుజరాత్ మోడల్" వెనుక కేంద్ర సహకారం ఉందని అన్నారు. "అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గుజరాత్‌ను అభివృద్ధి చేసింది.. ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు అడిగితే మాత్రం రాజకీయాలు చేయడం సరికాదు" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ తలవంచదు.. జీ హుజూర్ అనదు తెలంగాణ ప్రజలు స్వాభిమానంతో పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నారని, ఎవరిముందూ తలవంచే సంస్కృతి తెలంగాణకు లేదని నాగిరెడ్డి స్పష్టం చేశారు. "తెలంగాణ ప్రజలు గౌరవాన్ని కోరుకుంటారు కానీ భయపడరు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడిన గడ్డపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుంది" అని పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హామీలు, ప్రాజెక్టుల విషయంలో కేంద్రం స్పష్టమైన హామీ ఇవ్వాలని, రాజకీయ విమర్శలతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వెంకటాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్




**ములుగు జిల్లా ప్రతినిధి మే 11 (పీపుల్స్ న్యూస్ ):** ములుగు జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాల మేరకు ములుగు డిఎస్పి ఆధ్వర్యంలో ములుగు సిఐ యొక్క పర్యవేక్షణలో వెంకటాపూర్ పోలీస్ మన వెంకటాపూర్ మండలంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను నుండి మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది . వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా ములుగు సిఐ గారు విచ్చేసి టోర్నమెంట్ను ప్రారంభించడం జరిగింది ఈ టోర్నమెంట్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా




ములుగు జిల్లాలో ఉన్నటువంటి యువత చెడు వ్యసనాల వైపు అదేవిధంగా డ్రగ్స్ వైపు ఆల్కహాల్ వైపు ఇతరత్రా సంఘ విగ్రహ చర్య వైపు ప్రయాణించకుండా వారి యొక్క దృష్టిని క్రీడలపై కేంద్రీకరించి వారి యొక్క ప్రతిభను క్రీడ ప్రతిభను పాటలపై మళ్లించి తద్వారా వాళ్లకి ఉత్తమమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఒక మంచి సంకల్పం తోటి ఈ క్రీడలను మన జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది . అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత విద్య హెల్మెట్ యొక్క ఆవశ్యకత సైబర్ క్రైమ్ యొక్క ప్రాముఖ్యత యాంటీ డ్రగ్ పైన అవగాహన సదస్సులు మొదలైన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ములుగు సిఐ తో పాటు వెంకటాపూర్ ఎస్ఐ పోలీస్ సిబ్బంది వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ రామప్ప చైర్మన్ వెంకటాపూర్ ఉపసర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనడం జరిగి

# డ్రగ్ విక్రేత, ముగ్గురు వినియోగదారులను అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 11 (పీపుల్స్ న్యూస్) :** డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపే క్రమంలో, హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పంజాగుట్ట పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో ఒక డ్రగ్ విక్రేతను, ముగ్గురు వినియోగదారులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 1,40,000/- విలువైన 13.5 గ్రాముల ఎండీఎంఏ 07 గ్రాముల చరాస్ స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం...... సికింద్రాబాద్ కు చెందిన ఠాకూర్ ఆర్. కేశవ్ రాజ్ సింగ్ (30) , వెస్ట్ మారేడ్‌పల్లి కి చెందిన రోహన్ విలియమ్స్ (30), సాఫ్ట్వేర్ ఉద్యోగి, ఈస్ట్ మారేడ్‌పల్లి కి చెందిన ఆయుష్ గుప్తా (30), హ్యూమన్ రిసోర్స్ , చిలకలగూడ కు చెందిన లక్కిరెడ్డి నిఖిల్ అనురాగ్ (29), ఎఐ ఇంజనీర్ లు సికింద్రాబాద్‌కు చెందిన కేశవ్ రాజ్ సింగ్ ఎంబీఏ పూర్తి చేసి, రియల్ ఎస్టేట్ మరియు స్టాక్ మార్కెట్ రంగాలలో పనిచేసేవాడు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి మద్యం, సిగరెట్లు ఎండీఎంఎ, హాష్ వంటి మాదకద్రవ్యాలకు బానిసయ్యాడు. మొదట తన సొంత అవసరాల కోసం పరారీలో ఉన్న డ్రగ్ సరఫరాదారుల నుండి డ్రగ్స్ సేకరించేవాడు. తర్వాతి కాలంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల , సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో స్వయంగా డ్రగ్ విక్రేతగా మారాడు. పబ్ సంస్కృతి, పార్టీ సర్కిల్స్, తన స్నేహితులే లక్ష్యంగా చేసుకొని ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నాడు. పోలీసులకు దొరకకుండా ఉండటానికి నగదు రూపంలోనే చెల్లింపులు తీసుకుంటూ, చేతితో నేరుగా డ్రగ్స్ సరఫరా చేసేవాడు. ఉన్నత విద్యావంతులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సైతం డ్రగ్స్ బారిన పడటం ఆందోళన కలిగించే విషయం. ఇది కేవలం వ్యక్తులనే కాకుండా, కుటుంబాలను,సమాజాన్ని నాశనం చేస్తుంది. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాము. డ్రగ్స్ సమాచారం తెలిస్తే వెంటనే 8712661601 నంబర్‌కు తెలియజేయగలరు. ఈ ఆపరేషన్‌లో హెచ్ఎన్ఈడబ్ల్యు ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి, పంజాగుట్ట ఎస్.ఐ. శివశంకర్, వారి సిబ్బంది అద్భుతమైన ప్రతిభ కనబరిచారు











# నకిలీ నంబర్ ప్లేట్ వినియోగిస్తున్న వ్యక్తిపై క్రిమినల్ కేసు.


Victim's / Original vehicle No. TG112019


Fake Vehicle No. TG112019
Actual Vehicle No. TG11C2019


Fake Vehicle No. TG11C209
Actual Vehicle No. TG11C2019

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 11 (పీపుల్స్ న్యూస్) :** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల నుండి తప్పించుకోవడానికి తన ద్విచక్ర వాహనానికి నకిలీ నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తున్న ఒక వ్యక్తిని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు , మలక్‌పేట్ పోలీసులు సమన్వయంతో పట్టుకున్నారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .... పాత మలక్‌పేట్, శంకర్ నగర్‌కు చెందిన మొహమ్మద్ అమెర్ (24), వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగి, తన సుజుకి బర్గ్‌మాన్ వాహనానికి అసలు నంబర్ కాకుండా నకిలీ నంబర్ ప్లేట్లను వాడుతున్నట్లు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. నిందితుడి వాహనం యొక్క అసలు రిజిస్ట్రేషన్ నంబర్ టీజీ 11సీ2019 చలాన్ల నుండి తప్పించుకోవడానికి నిందితుడు తన వాహనానికి టీజీ 112019 అనే నకిలీ నంబర్ ప్లేట్లను అమర్చాడు. నిందితుడు నకిలీ నంబర్ (టీజీ112019) ఉపయోగించి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడటంతో, ఆ చలాన్లు అసలు వాహన యజమాని అయిన దబీర్‌పురాకు చెందిన మొహమ్మద్ తౌఫీక్ అహ్మద్ పేరిట తప్పుగా నమోదయ్యాయి. మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బీటెక్ విద్యార్థి హత్య కేసును ఛేదించిన చిలకలగూడ పోలీసులు

## 10 మంది నిందితుల అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 11 (పీపుల్స్ న్యూస్) :** బీటెక్ విద్యార్థి హత్య కేసును చిలకలగూడ పోలీసులు ఛేదించారు. పక్కా పథకం ప్రకారం, పాత కక్షలతో ఈ ఘాతుకానికి ఒడిగట్టిన 10 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం........ చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిబావి, ఇందిరా నగర్ కాలనీలో ఈ నెల 7వ తేదీ రాత్రి జరిగిన బీటెక్ విద్యార్థి బొమ్మన యవన్ అలియాస్ అఖిల్ (21) ఒక యువతితో ప్రేమ వ్యవహారం నడుపుతున్నాడనే విషయాన్ని సదరు యువతి కుటుంబ సభ్యులు, బంధువులు జీర్ణించుకోలేకపోయారు. ఈ క్రమంలో మే 7వ తేదీ రాత్రి సుమారు 9:45 గంటల ప్రాంతంలో, నిందితులు మారణాయుధాలతో యవన్‌పై మెడ,ఇతర కీలక శరీర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేశారు. యవన్ మరణించాడని నిర్ధారించుకున్నాక వారు అక్కడి నుండి పరారయ్యారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో చంద్రికను వివాహం చేసుకోవాలని భావించిన నిందితుడు రౌడీ షీటర్ అల్లబోయిన సాయి కిరణ్ అలియాస్ సాయి (27), మృతుడు యవన్ , చంద్రిక చాలా కాలంగా ప్రేమించుకుంటున్నారు. యవన్‌పై తీవ్ర ద్వేషాన్ని పెంచుకున్నాడు హత్యకు 4-5 రోజుల ముందే మేడిబావిలో సమావేశమై యవన్‌ను అంతమొందించేందుకునిందితులు సాయికిరణ్ తో పాటు




రాజం పరమేష్ కుమార్ యాదవ్ అలియాస్ డాన్ (19), రాజం వంశీ కృష్ణ అలియాస్ రాఖీ (19), రాజం మనీష్ అలియాస్ బిచ్చు (21), శ్రీగిరి రాహుల్ (22), కుచుల శివ నందన్ యాదవ్ (20), రాజం నరసింహ యాదవ్ (50), రాజం శ్రీశైలం యాదవ్ (48), రాజం మల్లేష్ యాదవ్ అలియాస్ మల్లన్న (48), మైనర్ బాలుడు లు కుట్ర పన్నారు ఈ క్రమంలో మే 7వ తేదీ రాత్రి సుమారు 9:45 గంటల ప్రాంతంలో, నిందితులు మారణాయుధాలతో యవన్‌పై మెడ , ఇతర కీలక శరీర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేసి హత మార్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు నింధితులను పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. హత్యకు ఉపయోగించిన పదునైన కత్తి, నిందితుల రక్తపు మరకలు ఉన్న దుస్తులు, నేరానికి వాడిన ఎలక్ట్రిక్ స్కూటర్ , సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సర్కార్ విఫలం

**భూదాన్ పోచంపల్లి, మే 11 :** ధాన్యపు కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విమర్శించారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ, రేవనపల్లి, భీమనపల్లి గ్రామాల్లోని ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి ఎన్ని రోజులు అయిందని, ధాన్యం కొంటున్నారా, బస్తాకు ఎన్ని కేజీలు తూకం వేస్తున్నారు? తూకం వేసిన ధాన్యం లారీలో మిల్లులకు ఎందుకు తీసుకెళ్లడం లేదని, కేంద్రాల్లో ఎన్ని ధాన్యం రాశుల కుప్పలు ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. భీమనపల్లిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి నెల రోజు లు అవుతున్న కొర్రీలు పెడుతూ ధాన్యం కొను గోలు చేయకపోవడం సరి కాదని, ఎండలో ఉండి భర్తకు అనారోగ్యాన బారిన పడి గ్లూకోజ్ పెట్టించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్తాకు 42 కిలోల తూకం వేస్తూ, లారీకి బస్తాకు ఒక రూపాయి చొప్పున తీసుకుంటున్నారన్నారు. అన్నం పెట్టే రైతులను ఇంత క్షోభ పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ముందస్తుగా ప్లానింగ్ లేకపోవడం, జిల్లా కలెక్టర్, జేసి, ఆర్డీఓ, అధికారులతో సమావేశ మై కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో మూడు రోజుల తర్వాత ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. నారాయణపురం, మునుగోడు ప్రాంతాలకు చెందిన ధాన్యాన్ని పోచంపల్లి మండలానికి చెందిన చెందిన రైస్ మిల్లర్లు ధాన్యాన్ని పోచంపల్లి మండలానికి చెందిన రైతుల ధాన్యాన్ని స్థానిక మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్ని కష్టాలు అని, సర్కార్ నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని ఆయన ఆరోపించారు. లారీలు రాకపోవడంతో రోజుల తరబడి కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు.



# మహబూబ్‌నగర్: ఘోర రోడ్డు ప్రమాదం.. కారు, బైక్ ఢీకొని ఐదుగురు మృతి

**మహబూబ్‌నగర్ జిల్లా:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెంద ారు. మహబూబ్ నగర్ బైపాస్ రోడ్డులోని పాల కొండ సమీపంలో స్పోర్ట్స్ బైక్, కారు ఒకదానికి మరొకటి ఢీకొట్టాయి. కారు యూటర్న్ తీసుకునే సమయంలో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులతో పాటు.. కారులోని ముగ్గురు ప్రాణాలు విడిచారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్పోర్ట్స్ బైక్ అతి వేగంగా ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం.. నటుడు, కెమెరామెన్ మృతితెలుగు చలనచిత్ర పరిశ్రమలో విషాదం చోటుచేసు కుంది. సినిమాల్లో రాణించాలనే పట్టుదలతో దశాబ్ద కాలంగా హైదరాబాద్‌లో ఉంటూ ప్రయత్నాలు చేస్తున్న ఇద్దరు యువ ప్రతిభావం తులు ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. టెలెంట్ సినిమాతో నటుడిగా గుర్తింపు పొందిన భరత్ కాంత్, ఆయన ఆప్తమిత్రుడు, సినిమాటోగ్రాఫర్ త్రిలోక్ తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుకు చెందిన భరత్ కాంత్, త్రిలోక్ వ్యక్తిగత పనుల నిమిత్తం తమ సొంతూరికి వెళ్లారు. పనులు ముగించుకుని శనివారం రాత్రి కారులో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమ య్యారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో పెద్దఅంబర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కారు. శంషాబాద్ వైపు వెళ్తుండగా.. బొంగుళూరు ఎగ్జిట్ 12 సమీపంలో అదుపు తప్పిన వీరి కారు.. ముందు వెళ్తున్న కంటైనర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో లోపల ఉన్న భరత్, త్రిలోక్ ఇద్దరూ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. భరత్ కాంత్ నటనపై ఆసక్తితో పదేళ్ల క్రితమే నగరానికి వచ్చి నానక్‌రామ్‌గూడలో నివాసం ఉంటున్నారు. ఇటీవల విడుదలైన టెలెంట్ చిత్రంలో హీరోగా నటించి భరత్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మరోవైపు త్రిలోక్ సినిమాటోగ్రాఫర్‌గా తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఈ ఇద్దరు యువకులు కెరీర్ ఊపందుకుం టున్న తరుణంలో ఇలా అకాల మరణం చెందడం వారి వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.





# యావన్ హత్య కేసులో కీలక విషయాలు వెల్లడించిన సికింద్రాబాద్ డీసీపీ

**హైదరాబాద్, మే 10:** సికింద్రాబాద్ చిలకలగూడ ప్రాంతంలో రెండు రోజుల క్రితం యవన్ అనే యువకుడు హత్యకు గురైన సంగతి తెలిసిందే. యవన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి కత్తులతో దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యవన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా యవన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి వెల్లడించారు. 'ఈనెల 7వ తేదీన చిలకలగూడ పీఎస్ ప్రాంతంలో జరిగిన యవన్ హత్య కేసులో 10 మంది నిందితులను అరెస్ట్ చేశాం. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. కేసు విచారణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశాం. ఈ కేసులో సాయి కిరణ్ మొదటి నిందితుడు. అతడే యవన్ హత్యకు ప్లాన్ చేశాడు. అరెస్టైన వారిలో యువతి తండ్రి నరసింహ యాదవ్, బాబాయిలు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ఉన్నారు. వీరితో పాటు అమ్మాయి బ్రదర్ పరమేష్ , అలానే ఓ మైనర్ కూడా ఉన్నాడు' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు.'పక్కా ప్లాన్ చేసి.. యవన్‌ను హత్య చేశారు. హత్యకు నాలుగు రోజుల ముందు నుంచే యవన్‌ను చంపేందుకు ప్లాన్ చేశారు. మేడిబావి ప్రాంతానికి వచ్చే యవన్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. 7వ తేదీన యవన్ తన స్నేహితుడైన సుబ్బు ఇంటికి వద్దకు వచ్చాడు. అదే సమయంలో గ్యాంగ్ వచ్చి యవన్‌తో గొడవ పడ్డారు. ఆ సమయంలో ఒకరు కత్తితో యవన్‌ను పొడిచారు. అనంతరం మిగిలిన నిందితులు కూడా యవన్‌ను కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడిన యవన్‌ను స్నేహితులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పారు' అని డీసీపీ వెల్లడించారు.'యువకుడు ఒక యువతితో స్కూల్ డేస్ నుంచి పరిచయం ఉంది. గత రెండేళ్లుగా ఇద్దరు ప్రేమలో ఉన్నారు. కొనసాగిస్తున్నారు. కత్తితో పాటు ద్విచక్ర వాహనం మొబైల్ ఫోన్లు సీజ్ చేశాం. నింది తులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించాం. అందులో రాహుల్, శివలకు గంజాయి పాజిటివ్ వచ్చింది' అని డీసీపీ రక్షిత మూర్తి తెలిపారు.



# 'జనగణన--2027 తొలి దశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి'



**నీలగిరి, మే11 :** జనగణన--2027 తొలి దశ (జనఅంబం--2027) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర అన్నారు. "ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన" కార్యక్రమం నేటి నుండి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇండ్ల గుర్తింపు, గృహాలకు క్రమ సంఖ్యలు కేటాయింపు, డోర్ నంబరింగ్, ఎన్యూమరేషన్ కార్యక్రమాలను ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర స్వయంగా డివిజన్ నం.20, 21 వ 22 ప్రాంతాలలో జరుగుతున్న హెచ్.ఎల్.ఓ. డోర్ నంబరింగ్, ఎన్యూమరేషన్ పనులను పరిశీలించారు. ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించి, పనులు వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడే జనగణన కార్యక్రమానికి పట్టణ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన, పూర్తి వివరాలను తప్పనిసరిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతాయని తెలిపారు.

## మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 11:** ఈనెల13న ప్రారంభమయ్యే పార్టీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం జరగనున్న కిసాన్ సేజ్ ప్రాంతాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పరిశీలించారు. సభాప్రాంగణం, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేశారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో కీలక తీర్మానాలు చేస్తారని మంత్రి నారాయణ తెలిపారు.'మహానాడు సుపరిపాలనకు దోహదపడే విధంగా నిర్వహించాలి. తొలి రెండు రోజులు పార్టీ డెలిగేట్స్‌తో, మూడో రోజు బహిరంగ సభగా జరగనుంది. బహిరంగ సభకు 7 లక్షల మందికి పైగా ప్రజలు రాబోతారని అంచనా. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. కమిటీల ప్రతినిధుల సమావేశంలో బాధ్యతలపై దిశా నిర్దేశం చేస్తాం. మహానాడును చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తాం' అని మంత్రి నారాయణ పేర్కొన్నారుఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ..'సభా ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించాం. మహానాడుకు సుమారు 6 వేల బస్సులు రావచ్చని అంచనా. తెలుగు ప్రజల పండగ అయిన మహానాడును నిర్వహించే తొలి అవకాశం నెల్లూరు జిల్లాకు దక్కింది' అన్నారు. 'రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలంతా 13న మహానాడు ప్రాంగణానికి రానున్నారు. కమిటీల బాధ్యతలపై నిర్ణయాలు తీసుకుంటారు. కార్యకర్తలు ఈ మహానాడును ఇంటి కార్యక్రమంలా భావించి సమర్పణతో పనిచేయాలి' టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. కిసాన్ సేజ్‌లో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. పార్టీ నేతలందరూ తెలుగు పండగ విజ యవంతం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు.

## రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రవాసాంధ్రులు మారాలి

**అమరావతి:**రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రవాసాం ధ్రులు మారాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ చేరు కున్న లోకేశ్ ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రానికి రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీని తీసుకొచ్చినందుకు తెలుగువారు లోకేశ్‌కు ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడారు. అభివృద్ధి ప్రాజెక్టులు, పెట్టుబడులే లక్ష్యంగా పలువురు ప్రతినిధులతో లోకేశ్ సమావేశమయ్యారు. మధ్యాహ్నం సన్‌ట ెక్‌లో కమోడిటీస్ ఇంటెలిజెన్స్ సీఐసీ, సీఎఫ్ వోతో సమావేశమవుతారు. డీపీ ఆర్కిటెక్ట్స్ ప్రతినిధులతోనూ మంత్రి లోకేశ్ భేటీ కానున్నారు. సింగపూర్‌లోని పుంగోల్ జిల్లా తరహాలో అమరావతిలో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ భారతదేశంలోనే ఒక మోడల్ టౌన్ షిప్?గా నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ప్రతినిధులతో సమావేశమైంది. జేఐఎస్‌సీ మద్దతుతో



అమరావతి ఆర్థిక ప్రాంతాన్ని అత్యుత్తమంగా అభివృద్ధి చేయాలని తాము కోరుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. అమరావతి ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి ఆహ్వానిస్తూ ఆర్‌ఎఫ్‌పీపై ఇప్పటికే నోటిఫికేషన్ జారీచేశామన్నారు. సింగపూర్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ: అమరావతి రాజధానికి ఇప్పుడు జాతీయ చట్టబద్ధత ఉందన్న లోకేశ్, దీనివల్ల ఈ ప్రాంతంలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. సింగపూర్ తరహాలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒక గ్లోబల్ ఎంఐసీఈ గమ్యస్థానంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. ఏపీలో అలాంటిది ఏర్పాటు చేసేందుకు సింగపూర్ సన్‌టెక్ సిటీని అధ్యయనం చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టిన, పెట్టడానికి సుముఖత వ్యక్తం చేస్తున్న కంపెనీలకు సానుకూల వాతావరణం ఏర్పాటు చేస్తామని లోకేశ్ వెల్లడించారు. ఎంవోయులోని అంశాల అమలుపై వర్కింగ్ గ్రూపుల ద్వారా ప్రతినెలా సంప్రదింపులు జరుగుతూనే ఉన్నా యన్నారు.ఏపీ ప్రభుత్వానికి చెందిన ఆరుగురు మంత్రులు రెండు వారాల క్రితం సింగపూర్ -- ఏపీ గవర్నెన్స్ ఎక్సలెన్స్ () కార్యక్రమంలో భాగంగా వారంరోజులపాటు శిక్షణా తరగతులకు హాజరై పరిపాలనలో తమ అనుభవాలను పంచుకున్నారని గుర్తుచేశారు. ఏపీకి చెందిన 37 మంశిక్షణా తరగతులకు హాజరై పరిపాలనలో తమ ది ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తాజాగా శిక్షణను పూర్తి చేసుకున్నారన్నారు. వారి అనుభవాన్ని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను తమ విద్యా వ్యవస్థలో పొందుపరుస్తామన్నారు. గత సమావేశంలో చర్చించిన అజెండా అంశాలపై వర్కింగ్ గ్రూప్ విస్తృతంగా పనిచేసింది. ఇప్పుడు ఆ పటిష్టమైన పునాదిపై మరింత ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి లోకేశ్? వివరించారు.జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ఏర్పాటు: ఆంధ్రప్రదేశ్‌లో ఇంటిగ్రేటెడ్ మోడల్ టౌన్‌షిప్, అమరావతి ఎకనామిక్ రీజియన్, డిజిటల్ ట్రాన్సఫర్మేషన్/రియల్ టైమ్ గవర్నెన్స్ పై గత నవంబర్‌లో సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఆ ఎంవోయు పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ) ఏర్పాటు చేశారు.వీటితో పాటు గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాల పురోగతిపై తాజా సమాచారం, భవిష్యత్ కార్యాచరణ అంశాలపై సింగపూర్‌లో తాజాగా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సింగపూర్ వాణిజ్యం, పరిశ్రమలు, విదేశాంగశాఖ మంత్రి గాన్ సియో హువాంగ్, సింగపూర్ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వశాఖ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, పాల్గొన్నారు.

## 150 ఎలక్ట్రిక్ బస్సులు - గుంటూరు, మంగళగిరి టు అమరావతి, విజయవాడకు రాకపోకలు

**అమరావతి:** పర్యావరణ హితంగా ఉండే ఎలక్ట్రిక్ బస్సులను విరివిగా వినియోగించే దిశగా ఆర్టీసీ అడుగులు ముందుకు వేస్తోంది. ఆ క్రమంలోనే మంగళగిరి, గుంటూరు నుంచి రాజధాని అమరావతికి, విజయవాడకు రాకపోకలను పరిపుష్టం చేసేందుకు దాదాపు 150 ఈ - బస్సులు అవసరమని గత సంవత్సరం గుర్తించగా ప్రస్తుతం దాన్ని కార్యరూపం దాల్చుతోంది.ఈ - బస్సులు తిప్పేందుకు గతేడాదే ప్రతిపాదనలు : ప్రస్తుతం రాజధాని అమరావతి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగుల రాకపోకలతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. రాకపోకలు సాగించే వారి ప్రయాణాలకు అనువుగా గుంటూరు ఆర్టీసీ ప్రస్తుతం ఈ ప్రాంతంలో బస్సు సర్వీసులను తిప్పుతోంది. అయితే, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని గుంటూరు, మంగళగిరి నుంచి విజయవాడ, అమరావతికి ఎలక్ట్రిక్ బస్సులు తిప్పేందుకు ఆర్టీసీ అధికారులు




నిర్ణయించారు. అందుకోసం మంగళగిరి డిపోకు 50 బస్సులు, గుంటూరు - 2 డిపోకు దాదాపు 100 ఎలక్ట్రిక్ బస్సులు అవసరమని గత సంవత్సరం గుర్తించి ప్రతిపాదించారు. మంగళగిరి డిపో నుంచి సచివాలయం, సీఆర్‌డీఏ కార్యాలయం, హైకోర్టు తదితర ప్రాంతాలకు ఈ బస్సులు తిప్పాలని అధికారులు యోచిస్తున్నారు. అలాగే, మంగళగిరి - విజయవాడ మధ్యన కూడా వీటిని వినియోగించాలని నిర్ణయించారు. ఇక, గుంటూరు–2 డిపో నుంచి రాజధాని అమరావతి, విజయవాడ నగరం తోపాటు పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని ప్రధాన పట్టణాలకు కూడా ఈ - బస్సులను తిప్పాలన్నది అధికారుల ఉద్దేశం. గుంటూరు–విజ యవాడ నాన్‌స్టాప్ బస్సుల స్థానంలోనూ వీటిని వాడేందుకూ ప్రత్యేక కసరత్తు చేస్తున్నారు. ఆర్టీసీ నిబంధనల ప్రకారం, 15 సంవత్సరాలు పూర్తయినా సరే, దాదాపు 17 లక్షల కిలోమీటర్లు తిరిగినా సరే ఆ బస్సులను రవాణాకు వినియోగించకూడదు. వాటికి ప్రత్యా మ్నాయంగానే ఈ–బస్సులపై ఉన్నతస్థాయిలో దృష్టి పెట్టినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉన్నతస్థాయికి ప్రతిపాదనలు : ఈ రెండు డిపోల పరంగా మొత్తం సుమారు 150 ఎలక్ట్రిక్ బస్సులు అవసరమని అధికారులు అధ్యయనం చేశారు. ఆమేరకు మంజూరు చేయాలని కోరుతూ ఆర్టీసీ ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ - బస్సులకు ఛార్జింగ్ పాయింట్లు ఎక్కడ పెట్టాలి, ఏయే వసతులు కల్పించాలి అన్న విషయాలనూ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు.మంగళగిరి డిపో గ్యారేజీలో కొంత మేరకు ఖాళీ స్థలం ఉండటంతో అక్కడ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు అనువుగా ఉంటుందని ప్రస్తావించగా, గుంటూరు–2 డిపో గ్యారేజీలో ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం గుంటూరు–2 డిపోలో సివిల్ పనులు మొదలవుతున్నాయి. భవనాల కూల్చివేత, వ్యర్థాల తొలగింపు ప్రక్రియ మూడు రోజుల్లో మొదలుపెట్టనున్నారు. ఛార్జింగ్ స్టేషన్లు, 33కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణాన్ని ఏర్పా టు చేయనున్నారు. ఈ ఏడాది జులై నాటికి ఈ–బస్సు సర్వీసులు మొదలయ్యే అవకాశం ఉన్నట్లు ఆర్టీసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి

## అమరావతిలో పుంగోల్ తరహా ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్

**సింగపూర్/అమరావతి, మే 11:** సింగపూర్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. సింగపూర్‌లో జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరావతిలో పుంగోల్ తరహా ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. భారతదేశంలోనే




మోడల్ టౌన్‌షి ప్‌గా నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లో సింగపూర్ తరహా గ్లోబల్ మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్ అండ్ ఎగ్జిబిషన్స్) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్న ట్లు వెల్లడించారు. ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో సులభతర వాణిజ్యం కోసం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. ఆర్టీజీఎస్‌లో సింగపూర్ అనుభవాన్ని పూర్తిగా ఉపయోగించుకోనున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.సింగపూర్ చేరుకున్న మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రులు స్వాగతం పలికారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీని రాష్ట్రానికి తీసుకురావడంపై మంత్రికి ప్రవాసాంధ్రులు ధన్యవాదాలు తెలిపారు. ప్రవాసాంధ్రులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ.. 'మీరంతా రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. మీరు పనిచేస్తున్న కంపెనీల్లో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడుల కోసం మాట్లాడాలి' అని లోకేశ్ తెలిపారు.

## శాంతిభద్రతలపైనే సీఎం చంద్రబాబు దృష్టి



**కృష్ణా జిల్లా, మే 11:** గత ఐదేళ్ల వైసీపీ హయాంలో పోలీసులను నడిరోడ్డుపై నిలబెట్టారని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు శాంతిభద్రతలపై దృష్టి సారించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 6000 మంది పోలీసులను భర్తీ చేశారన్నారు.రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గించడంలో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని చెబుతూ.. ఎస్పీ, ఐజీని హోం మంత్రి అభినందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందిని అనిత అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలతో జనం రాక - ఎఫ్‌ఎస్‌ఐ పెంపుతోనే అమరావతి లక్ష్యం సాకారం

**అమరావతి:**రాజధాని అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఇందుకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. మౌలిక వసతుల కల్పన, భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే వీటితోనే అనుకున్న లక్ష్యం నెరవేరదు. రైతులకు కేటాయించిన లేఅవుట్‌లలో నిర్మాణాలు వేగం పుంజుకోవాలి. దీనికోసంపెంచితే రాజధాని అభివృద్ధికి ఊతం ఇచ్చినట్లవుతుంది. నిర్మాణాలు చేపట్టేందుకు రైతులు ముందుకు రావడంతో పాటు ప్రైవేటు పెట్టుబడులను ఆకరించేందుకూ అవకాశం వస్తుంది.రాజధాని అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. సింగపూర్‌కి చెందిన సుర్బానా జురాంగ్ సంస్థ మాస్టర్‌ప్లాన్ తయారు చేసింది. అత్యంత ప్రణాళికాబద్ధంగా అత్యా ధునిక నగర నిర్మాణం వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం రాజధానిలో ప్రధాన మౌలిక వసతుల కల్పన, పరిపాలనా నగరంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం, రైతులకు స్థలాలు కేటాయించిన భూసమీకరణ పథకం లేవుట్‌ల



అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇవన్నీ సీఆర్‌డీఏ చేస్తోంది. కానీ రాజధాని నిర్మాణం కేవలం ప్రభుత్వపరంగా కల్పించే మౌలిక వసతులు, భవనాల నిర్మాణంతో పూర్తి కాదు.రైతులకు కేటాయించిన లేఅవుట్‌లలో నిర్మాణాలు వేగం పుం జుకుంటేనే 'ప్రజా రాజధాని' లక్ష్యం సాకారమ వుతుంది. ఉపాధి అవకాశాలు పెరిగితే రాజధానికి బయటి ప్రాంతాల నుంచి జనం రావడం మొదలవుతుంది. ఇది జరగాలంటే అమ రావతి మాం ర్‌ప్లాన్ లక్ష్యానికి విఘాతం కలగకుండానే, రైతులు నిర్మాణాలు వేగంగా చేపట్టేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ కొంత పెంచితే వారికి ప్రోత్సాహక రంగా ఉంటుంది. రైతుల నుంచి స్థలాలు కొనో, వారితో కలిసో భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రైవేటు సంస్థలూ ముందుకు వస్తాయి.రైతులకు 70 వేల నివాస, వాణిజ్య స్థలాలు : రాజధానిలో ఎవరికి తోచినట్టుగా వాళ్లు నిర్మాణాలు చేసుకుంటూపోతే ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి జరగదన్న ఉద్దేశంతో ఎఫ్ఎ స్ఐ నిబంధనలు పెట్టారు. నివాస, వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన రహదారులు, మెట్రో స్టేషన్లకు సమీపంలోని ప్రాంతాలు ఇలా ప్రాంతాలు, భవనాల కేటగిరీని బట్టి ఎఫ్ఎస్ఐ నిర్దేశించారు. భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు సుమారు 70 వేల నివాస, వాణిజ్య స్థలాలు కేటాయించారు. వాటిలో ఎక్కువ స్థలాలు కనిష్ఠంగా 120 చదరపు గజాల నుంచి గరిష్ఠంగా 4,800 చదరపు గజాల వరకు ఉన్నాయి. రాజధాని అభివృద్ధి చెందాలంటే వాటిలో రైతులైనా నిర్మాణాలు చేపట్టాలి. లేదంటే రైతుల నుంచి స్థలాలు కొనుగోలు చేసో, వారితో భాగస్వా మ్యంతోనో ప్రైవేటు నిర్మాణ సంస్థలైనా ఆ పని చేయాలి.

## ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకం

**న్యూఢిల్లీ, మే 11:** పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయనున్నారని వెల్లడించారు. సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. గంటపాటు సాగిన సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ సహా రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంపై మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు చెప్పారు.ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలవరం కీలకమని మంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. పోలవరం సివిల్ వర్క్స్, ఆర్ అండ్ ఆర్




అంశాలను కేంద్ర మంత్రికి వివరించామన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయడంలో కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారన్నారు. గత ఏప్రిల్ నాటికి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు.తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వైసీపీ పాలనలో వాటిని పట్టించుకోలేదని మంత్రి ఆరోపించారు. గత ఏడాది 19వ గేటు కొట్టుకుపోయిందని.. కొత్త గేట్ల ప్రారంభోత్సవంపై కేంద్ర మంత్రితో చర్చించామని వెల్లడించారు. గోదావరి కావేరి అనుసంధానం చేసుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి తెలిపారు. గోదావరి కావేరి ఏ విధంగా ఇంటర్ లింకింగ్ చేయాలన్న దానిపైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గోదావరిలో ప్రతి సంవత్సరం సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందన్నారు. ఈ మిగులు జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు లాభం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారని తెలిపారు.భూగర్భ జలాలను పెంపొందించేందుకు కార్యాచరణ చేపట్టామని రామానాయుడు తెలిపారు. ఇప్పటికే ముఖ్యమ ం.భూగర్భ జలాలను పెంపొందించేం కలెక్టర్లతో గ్రౌండ్ వాటర్ సమస్యలపై సమీక్ష నిర్వహించారన్నారు. దేశంలో ప్రయోగా త్మకంగా ఎంసీఏడీ మోడల్ సిస్టమ్‌ను విజయ నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు నిర్మాణంపై సుప్రీం కోర్టులో స్టే ఆర్డర్ ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి అభ్యంతరాలపై చర్చిం చామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## సోమనాథ్ స్ఫూర్తితో కైలాసగిరి అభివృద్ధి: పి.వి.ఎన్.మాధవ్

**విశాఖపట్నం, మే 11:** విశాఖలోని కైలాసగిరిపై త్రిశూలాన్ని ఏర్పాటు చేయడం ఒక శుభ పరిణామమని అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. నగరంలోని కైలాసగిరి వేదికగా జరిగిన 'స్వాభిమాన్ పర్వ' కార్యక్రమం ఆధ్యాత్మికత, జాతీయ భద్రత అంశాల కలయికగా సాగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పి.వి.ఎన్ మాధవ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొని, దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిణామాలు, సాంస్కృతిక పునరుజ్జీవనంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ.. 'సింహాచలం క్షేత్రంలో భాగమైన కైలాసగిరిని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో ఎవీ=ణూ చేపట్టిన త్రిశూల్ ప్రాజెక్ట్ అభినందనీయం. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ స్వాభిమాన్ జాగరణ కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, దేశ రక్షణ



అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. గత పన్నెండేళ్ల కాలంలో పఠాన్‌కోట్ మినహా దేశంలో పెద్దగా ఉగ్రవాద ఘటనలు చోటుచేసుకోకపోవడం.. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో అంతర్గత భద్రత ఎంత పటిష్టంగా ఉందో నిరూపిస్తోంది. ముఖ్యంగా 'ఆపరేషన్ కగార్' ద్వారా దేశవ్యాప్తంగా తీవ్రవాద ఏరివేత ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఎన్డీయే హయాంలో దేశ సరిహద్దులు మరింత సురక్షితంగా మారాయి' అని అన్నారు.

# 'వన్ కేస్ వన్ డేటా'ను ప్రారంభించిన సీజేఐ సూర్యకాంత్- అందుబాటులోకి ఏఐ ఛాట్‌బోట్ 'సు సహాయ్'



**న్యూ ఢిల్లీ :** దేశంలోని కోర్టు కేసుల నిర్వహణను మెరు గుపర్చడానికి 'వన్ కేస్ వన్ డేటా' పేరుతో సరి కొత్త డిజిటల్ వ్యవస్థను భారత ప్రధాన న్యాయ మూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్య కాంత్ ప్రారం భించారు. దేశవ్యాప్తంగా కోర్టు కేసుల సమా చార ఏకీకరణ ప్రక్రియను బలోపేతం చేయ డం, కోర్టు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే దీని లక్ష్యమని ఆయన వెల్లడించారు. సోమవారం ఉదయం సుప్రీం కోర్టు రోజువారీ విచారణలు ప్రారంభమయ్యే సమయంలో 'వన్ కేస్ వన్ డేటా' కార్యక్రమంపై సీజేఐ ప్రకటన చేశారు. ఇందులో భాగంగా బహుళ స్థాయుల్లో హైకోర్టులు, జిల్లా కోర్టులు, తాలూకా కోర్టుల్లో ఉండే కేసుల సమాచారాన్ని ఏకీకృత వ్యవస్థలోకి అనుసంధానిస్తామని తెలిపారు. తద్వారా దేశ న్యాయ వ్యవస్థలో సమర్ధవంతమైన కోర్టు కేసుల నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ చెప్పారు. దీని ఫలితంగా దేశవ్యాప్తంగా ఉన్న న్యాయస్థానాలు అన్నింటిలో కోర్టు కేసులకు సంబంధించిన మరింత సమగ్రమైన, పరస్పరం అను సంధానితమైన డిజిటల్ డేటాబేస్ ఏర్ప డుతుందన్నారు. ఈ పరిణామం కోర్టు కేసుల నిర్వహణను క్రమబద్ధీకరించేందుకు ఊతమి స్తుందని ఆయన పేర్కొన్నారు.'సు సహాయ్' ఏఐ ఛాట్‌బోట్ ప్రారంభంసుప్రీంకో ర్టులో పిటిషన్లు వేసే వారికి కోర్టు సేవలను మరింత సుల భతరం చేసేందుకు, సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌తో అనుసంధానితమై పనిచేసే 'సు సహాయ్' ఏఐ ఛాట్‌బోట్‌ను సైతం ప్రారంభించినట్లు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ ప్రకటించారు. ఈ ఛాట్ బోట్‌ను సుప్రీం కోర్టు రిజిస్ట్రీ, కేంద్ర ప్రభు త్వానికి చెందిన నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) సంయుక్తంగా అభివృద్ధి చేశాయని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ముఖ్యమైన సేవలను పొందాలని భావించే వారు సు సహాయ్ ఛాట్‌బోట్ ద్వారా సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌కు సంబంధించిన సరళమైన, సౌకర్యవంతమైన ఇంటర్‌ఫేస్‌ను పొందొచ్చున్నారు. సుప్రీం కోర్టులో పిటిషన్లు వేయడంతో ముడిపడిన ప్రాథమిక మార్గదర్శకాలు, సలహాలను కోరేం దుకు ఉంటు ందని సీజేఐ చెప్పారు. ఈ రెండు డిజిటల్ కార్య క్రమాలకు మద్దతును ఇవ్వడంలో సుప్రీంకోర్టు రిజిస్ట్రీలోని అధికారులు, బార్ సభ్యులు చేసిన కృషిని ఆయన అభినందించా రు. వారందరికీ తన తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలు సంబంధిత వర్గాల ందరికీ ప్రయోజనకరంగా ఉంటాయని తాను పూర్తిగా విశ్వసిస్తున్నట్లు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ పేర్కొన్నారు.వన్ కేస్, వన్ డేటాతో ప్ర యోజనావీదేశంలోని సుమారు 20,000పైగా ఉన్న తాలూకా కోర్టులు, జిల్లా కోర్టులు, 25 హైకోర్టుల రికార్డులను సుప్రీంకోర్టు కేస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జ×ూ)తో అనుసంధానిం చారు.కింది కోర్టుల నుంచి ఏదైనా కేసు సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వచ్చినప్పుడు, కేవలం కేసు నంబర్ ఎంటర్ చేయగానే దాని పూర్తి ట్రయల్ హిస్టరీ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుం ది.గతంలో కింది కోర్టుల నుంచి పేపర్ రికార్డులు లేదా పాత డిజిటల్ ఫైళ్లు రావడానికి నెలల సమయం పట్టేది. ఈ వ్యవస్థతో డేటా వెరిఫికేషన్ క్షణాల్లో పూర్తవుతుంది.ఒకే కేసు వేర్వేరు కోర్టులలో వేర్వేరు పేర్లతో లేదా తప్పుడు వివరాలతో దాఖలైతే ఈ వ్యవస్థ ఆటోమేటిక్‌గా గుర్తిస్తుంది.సుప్రీంకోర్టు ఏదైనా కేసుపై స్టే విధించినప్పుడు, ఆ సమాచారం వెంటనే సంబంధిత తాలూకా లేదా జిల్లా కోర్టు సిస్టమ్‌లో అప్‌డేట్ అవుతుంది.ఈ సిస్టమ్ కూడా ఇతర రాష్ట్రాల హైకోర్టుల లేదా ఇతర జిల్లా కోర్టుల కేస్ స్టేటస్‌ను నేరుగా పరిశీలించవచ్చు. దీనివల్ల ఒకే తరహా చట్టపరమైన వివాదాలపై వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న విచారణలను న్యాయమూర్తులు సులభంగా ట్రాక్ చేయగలుగుతారు.

# సువేందు అధికారి పీఏ హత్య కేసు.. నిందితులకు 13 రోజుల పోలీస్ కస్టడీ



**కోల్‌కతా :** పశ్చిమబెంగాల్ సీఎం సువేందు అధికారి పీఏ చంద్రనాథ్ రథ్ హత్య కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను పోలీసులు బారాసాత్ కోర్టు లో హాజరుపర్చారు. పోలీసుల అభ్యర్థన మేరకు కోర్టు ఆ ముగ్గురికి 13 రోజుల పోలీస్ కస్టడీ విధించింది. దాంతో పోలీసులు ఆ ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్నారు. హత్య ఎందుకు చేశారు..? ఆ హత్య వెనుకు ఉన్న కారణం ఏమిటి..? ఎవరైనా వెనుక ఉండి హత్య చేయించారా..? లేదంటే హతుడితో పాత కక్షలు ఏమైనా ఉన్నాయా..? అనే కోణంలో పోలీసులు ఆ ముగ్గురిని ఇంటరాగేట్ చేయ నున్నారు.కాగా గత బుధవారం హత్య జరిగిన ప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితులను యూపీఐ పేమెంట్ ఆధారంగా పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి విశాల్ శ్రీవాస్తవ, రాజ్ సింగ్, మయాంక్ మిశ్రాలను అదుపులోకి తీసుకున్నారు. కోల్‌కతా సమీపంలోని 'బ్యాలీ' టోల్ ప్లాజా వద్ద నిందితులు చేసిన యూపీఐ పేమెంట్ వారిని పట్టించింది. ఇదిలావుంటే గత బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చంద్రనాథ్ రథ్ తన ఇంటికి కేవలం 200 మీటర్ల దూరంలో ఉండగా ఈ హత్య జరిగింది.చంద్రనాథ్ రథ్ మహీంద్రా స్కార్పియో వాహనం ముందర ప్యాసింజర్ సీటులో కూర్చుని ఉండగా దుండగులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. మొదట సిల్వర్ రంగు నిస్సాన్ మైక్రా కారుతో రథ్ ఎస్‌యూవీని అడ్డగించారు. ఆ వెంటనే బైక్‌పై వచ్చిన హంతకులు ఆయనపై కాల్పులు జరిపారు. అనంతరం ఆ కారును అక్కడే వదిలేసి మరో ఎరుపు రంగు కారు, బైక్‌పై పరారయ్యారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు నిందితులు వాడిన మైక్రా కారును గుర్తించారు.

# నీట్ పేపర్ లీకయ్యిందంటూ కలకలం.. ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు




**న్యూ ఢిల్లీ :** వైద్యవిద్య కోర్సుల లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ ప్రవేశపరీక్ష 2026 లో ప్రశ్నపత్రం లీక్ కలకలం సృష్టిస్తోంది. పరీక్షకు ముందు రాజస్థాన్ లో పంపిణీ చేసిన మెటీరియల్‌తో పరీక్ష పత్రంలోని 600 మార్కుల ప్రశ్నలు పోలి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దాంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. దానిపై రాజస్థాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ దర్యాప్తు చేపట్టింది. మే 3న జరిగిన పరీక్షలో వచ్చిన ప్రశ్నలను పోలిన సుమారు 140 ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీస్ పేపర్‌ను అధికారులు దీనిని విద్యార్థులకు రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించామన్నారు. ఈ ప్రశ్నలు యాదృచ్ఛికంగా ఒకే మాదిరిగా ఉన్నాయా, లేదా ఎవరైనా పేపర్ లీక్ చేశారా..? అనే దానిపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే పలు ప్రశ్నలలోని జవాబుల క్రమం కూడా ఒకేలా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ ప్రాక్టీస్ పేపర్ కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదని తేలినట్లు అధికారులు పేర్కొన్నారు.ఆ విద్యార్థి మే 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని, ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సెలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300 కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయన్నారు. ఈ ఘటనపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీుూ) స్పందిస్తూ.. నీట్ యూజీ 2026 కి సంబంధించి అవకతవకలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది.పరీక్ష జరిగిన నాలుగు రోజుల తర్వాత ఈ సమాచారం అందిందని ఎన్‌టీఏ పేర్కొన్నది. ఆ వివరాలను సంబంధిత ఏజెన్సీలకు అందించామని అంది. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని, దీన్ని పారదర్శకంగా పరిశీలించి పూర్తి వివరాలను వెల్లడిస్తామని తెలిపింది.

# రాజీపడిన ప్రధాని ఇకపై దేశాన్ని నడపలేరు

**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా సంఘర్షణ వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి దేశ పౌరులకు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తులపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత మండిపడ్డారు. ప్రధాని మోదీ రాజీపడ్డారని, ఇకపై దేశాన్ని నడపలేరని విమర్శించారు. ప్రధానమంత్రి వ్యాఖ్యలు వైఫల్యానికి నిదర్శనంగా అభివర్ణించారు. దేశ పాలన ఇకపై ప్రధాని చేతుల్లో లేదని ఆరోపించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. (ఆదివారం) ప్రధాని మోదీ ప్రజలను త్యాగాలు చేయమని పిలుపునిచ్చారు. బంగారం కొనవ ద్దు, విదేశాలకు వెళ్లవద్దు, పెట్రోల్ తక్కువగా వాడం డి, ఎరువులు, వంట నూనె వాడకం తగ్గించండి, మెట్రోలో ప్రయాణించం డి, వర్క్ ఫ్రమ్ హోమ్ చేయండి వంటి విజ్ఞప్తు లను దేశ ప్రజలకు చేశారు. ఇవి సలహాలు కావు. వైఫల్యానికి నిదర్శనం. గత 12 ఏళ్లలో దేశం ఇప్పుడు ప్రజలకు ఏమి కొనాలి? ఏమి కొనకూడదు? ఎక్కడికి వెళ్లాలి? ఎక్కడికి వెళ్లకూడదు? అని చెప్పాల్సిన దుస్థితికి చేరుకుంది. తన జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి, మోదీ పదేపదే బాధ్యతను ప్రజలపైకి నెడుతున్నారు. రాజీపడిన ప్రధాని ఇకపై దేశాన్ని నడపగల సమర్థుడు కాదు' అని రాహుల్ గాంధీ తెలిపారు.ప్రధానికి దిక్కుతోచ డం లేదు : కాంగ్రెస్పెట్రోలియం ఉత్పత్తులను వివేకంతో వాడుకోవాలని పౌరులను కోరుతూ మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా-ఇరాన్ యుద్ధం




మొదలై మూడు నెలలు గడిచినా దేశ ఇంధన భద్రతను నిర్ధారించడంపై ప్రధానికి దిక్కుతోచడం లేదని ఆరోపించింది. ఈ ప్రపంచ సంక్షోభం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితం కాకుండా చూసేందుకు ప్రణాళికలు రూపొందించకుండా, ప్రధాని ప్రజలను అసౌకర్యానికి గురిచేయడం నిర్లక్ష్యపూరిత, అనైతికమైన చర్యగా అభివర్ణించింది. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం మోదీపై విరుచుకుపడ్డారు.'ప్రభుత్వం ప్రకటనలకు క్షేత్ర స్థాయి పరిస్థితులకు పొంతన లేదు'ప్రధాని మోదీ చేసిన విజ్ఞప్తులపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ పౌరులకు మోదీ చేసిన ఏడు విజ్ఞప్తులు ఇంధన ధరల పెంపు, పొదుపు చర్యలు త్వరలోనే అమల్లోకి రాబోతున్నాయని సూచిస్తున్నాయని వ్యాఖ్యానించారు. (ఆదివారం) హైదరాబాద్ వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ చేసిన అప్రయత్న విజ్ఞప్తుల వెనుక ఈ కింది విషయాలు దాగి ఉండవచ్చు. 1) అధికారిక గణాంకాలు సూచిస్తున్న దానికంటే, అలాగే ప్రధాని మోదీ, ఆయన సహచరులు ఇంతకాలం చెబుతున్న దానికంటే దేశ ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. 2) ఇంధన ధరల పెంపుతో సహా కఠినమైన పొదుపు చర్యలు త్వరలోనే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రజలు వాటిని సులభంగా ఆమోదించేలా ఒక వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం మోదీ చేశారు. ఆర్థిక వృద్ధి, స్థిరత్వానికి సంబంధించి ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ ఆర్థిక పరిస్థితులకు పొంతన లేదు." అని జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి అభివర్ణించారు. ఈ విజ్ఞప్తులను చేయడానికి దారితీసిన వాస్తవ పరిస్థితుల గురించి తమకు తెలియజేయాలని కోరారు. ఈ మేరకు కార్తీ చిదంబరం ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న విజ్ఞప్తిని సాధారణ పౌరులకు కాకుండా తమ అవినీతిపరులైన మిత్రులకు మోదీ చేయాలి. ప్రజలు ఎలాగూ 1.5 లక్షల తులాల బంగారం కొనడం లేదు. బీజేపీ విధేయులు మాత్రమే తమ నల్లధనానికి బంగారు పూత పూయడంలో నిమగ్నమై ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాతే ఈ విజ్ఞప్తులను ఎందుకు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో బీజేపీ వాళ్లు ప్రయాణించిన వేలాది చార్టర్ విమానాలు నీటితో ఎగిరాయా? వాళ్లు హోటళ్లలో బస చేయలేదా. బీజేపీ తమ ఎన్నికల ప్రచారాన్ని కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎందుకు చేయలేదు ఈ ఆంక్షలన్నీ కేవలం ప్రజల కోసమేనా?. మాంద్యం లేదా ద్రవ్యోల్బణం వస్తుందనే భయాల కారణంగా ఇటువంటి విజ్ఞప్తులు వాణిజ్యం, వ్యాపారం, మార్కెట్లలో భయాన్ని, ఆందోళనను, అశాంతిని, నిరాశను వ్యాపింపజేస్తాయి. మనల్ని అత్యవసర పరిస్థితుల నుంచి బయటపడేయడానికి తనకున్న అపారమైన వనరులను తెలివిగా ఉపయోగించుకోవడమే ప్రభుత్వ పని. అంతేగానీ భయాన్ని, గందరగోళాన్ని వ్యాపిం పజేయడం కాదు" అని అఖిలేశ్ మండి పడ్డారు. మోదీ ఏమన్నారంటే తెలంగాణలోని సికింద్రాబాద్‌లో ఆదివారం జరిగిన ఒక సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ క్రమంలో వంట నూనె వినియోగాన్ని తగ్గించడం వల్ల ప్రజారోగ్యం మెరుగుపడటమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని అన్నారు. అలాగే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. కొనవద్దని సూచించారు. పెట్రోల్ తక్కువగా వాడమని కోరారు. ఇంధనం పొదుపు కోసం మెట్రోలో ప్రయాణించాలని చెప్పారు. అలాగే ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని కోరారు. ఈ నేప థ్యంలో మోదీపై విపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి.

# విదేశీ మారక వ్యయాన్ని తగ్గించాలి ఆదా చేయడంతో పాటు సంపాదించాలి




**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి దేశ పౌరులకు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తులకు మద్ద తుగా కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్య లు చేశారు. ఇలాంటి సమయంలో దేశ ప్రజలు, వ్యాపార సంస్థలు విదేశీ మారక ద్రవ్య విని యోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో దేశానికి మరింత విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్-2026లో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'యుద్ధం ఇంకా కొన సాగుతోంది. ఆదివారం జరిగిన పరిణామాలను చూస్తే కూడా కాల్పుల విరమణ ఇప్పటికీ చాలా దూరంలో ఉందని మనందరికీ అర్థమవుతోంది. మన ప్రధానంత్రి మనందరినీ కోరినట్లుగా పౌరులుగా మనం విదేశీ మారకద్రవ్యం అవసరమయ్యే అన్ని విషయాలపై మన ఖర్చును తగ్గించుకోవచ్చు. పౌరులుగా మన జీవితాల్లో విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించేం దుకు ఏం చేయగలమో గుర్తించాలి. విదేశీ మారకాన్ని ఆదా చేయడం చాలా ముఖ్యం' అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.'ఆదాతో పాటు సంపాదన కూడా ముఖ్యమే'కేవలం ఆదా చేస్తే సరిపోదని, ఎగుమతులు, సేవలు, వ్యాపారాల ద్వారా మరింతగా సంపాదించాల్సిన అవసరం ఉందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రెండు పనులు సమాంతరంగా జరగాలని తెలిపారు. ఒకవైపు ఖర్చును తగ్గించి, మరోవైపు దేశానికి మరింత విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకురావాలని చెప్పారు. ప్రధాని మోదీ చేసిన పిలుప ునను పునరుద్ఘాటిస్తూ, వ్యాపార వర్గాలు, పౌరులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అశ్వినీ వైష్ణ వ్ కోరారు. మీ సంస్థల్లో, వ్యాపారాల్లో, మీ సామర్థ్యానికి తగ్గట్టుగా దేశానికి ఉపయోగపడే విధంగా సాధ్యమైనంత చేయండి అని పిలుపుని చ్చారు.రాహుల్‌పై బీజేపీ ఘాటు వ్యాఖ్యలుఇ దిలా ఉండగా, ప్రధాని మోదీ విజ్ఞప్తిపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు బీజేపీ ఘాటుగా ప్రతిస్పందించింది. కాంగ్రెస్ రాజకీయాలు దేశ నిర్మాణం కోసం కాకుండా అధిపతి అమిత్ మాలవీయా ఆరోపించారు. ప్రజలను మోదీ త్యాగాలు చేయమని జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రమే కోరారని చెప్పారు. సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరడం, నిజ పరిస్థితులను ప్రజలకు తెలియజే యడమే బాధ్య తాయుత నాయకత్వమని మాలవీయ అన్నారు.' దేశ ప్రయోజనాల కోసమే పిలుపు"ఇంధనాన్ని ఆదా చేయడం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహి ంచడం, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడటం, ఆత్మనిర్భరతను బలో పేతం చేయడం వంటి అంశాలపై ప్రధాని పిలుపునిచ్చారు. జాతీయ ప్రయోజనాల కోసం ప్రజా భాగస్వామ్యాన్ని కోరడం కాంగ్రెస్‌కు ఉప దేశంలా కనిపిస్తోంది. ఎందుకంటే వారి రాజ కీయాలు దేశ నిర్మాణం కోసం కాదు, అధికారాన్ని కాపాడుకోవడానికే వ్యవహరి ంచాలని కోరడం వైఫల్యమైతే, మీకు ఇష్టమైన నెహ్రూ కూడా కాంప్రమైజ్డ్ ప్రధానినా? ఇతర దేశాల్లో యుద్ధాలు జరిగితే ద్రవ్యోల్బణ రూపంలో భారత్‌పై ప్రభావం పడుతుందని నెహ్రూ స్వయంగా చెప్పారు. అప్పుడు అది కూడా సాకేనా లేక బాధ్యతాయుత నాయకత్వమా' అని మాలవీయా ప్రశ్నించారు. దీనికి సంబంధించి నెహ్రూ చేసిన పాత ప్రసంగ వీడియోను కూడా మాలవీయ షేర్ చేశారు. అందులో కొరియా లేదా అమెరికా వంటి దేశాల్లో యుద్ధాలు జరిగితే భారత్‌పై ప్రభావం పడుతుందని నెహ్రూ చెప్పినట్లు పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో బీజేపీ గెలుపు



**'బెంగాల్:** పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో జరిగిన అవకతవకలే బెంగాల్‌లో బీజేపీ గెలుపునకు ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి భారీ సంఖ్యలో పేర్లను తొలగించడం, అలా తొలగించిన పేర్ల సంఖ్య బీజేపీ గెలుపు మార్జిన్‌కు దాదాపు సమానంగా ఉండటాన్ని ఆయన ప్రశ్నించారు. స్టాన్‌ఫోర్డ్ ఇండియా కాన్ఫరెన్స్‌లో జరిగిన 'ఇండియా, దటీజ్ భారత్' అనే రౌండ్‌టేబుల్ సమావేశంలో థరూర్ తన విశ్లేషణను పంచుకున్నారు.'పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా నుంచి ఏకంగా 91 లక్షల పేర్లను తొలగించారు. వారిలో తాము జీవించి ఉన్నామని, ఓటు హక్కుకు అర్హులమని చెబుతూ 34 లక్షల మంది అప్పీల్ చేసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి కేసును విడివిడిగా విచారించాలి. కానీ ఎన్నికలకు ముందు కేవలం కొన్ని వందల కేసులను మాత్రమే పరిష్కరించారు. ఈ రోజుకీ సుమారు 31-32 లక్షల మంది అప్పీళ్లు పెండింగ్‌లోనే ఉన్నాయి' అని శశిథరూర్ చెప్పారు. ఈ గణాంకాలను బీజేపీ గెలుపు మార్జిన్‌తో పోల్చి చూపిస్తూ థరూర్ కీలకమైన ప్రశ్నను లేవనెత్తారు. 'బెంగాల్‌లో బీజేపీ సుమారు 30 లక్షల ఓట్ల తేడాతో గెలిచింది. ఓటు వేసే అవకాశాన్ని కోల్పోయిన వారి సంఖ్య కూడా దాదాపు అంతే ఉంది. ఇప్పుడు చెప్పండి, ఇది పూర్తిగా న్యాయమైన, ప్రజాస్వామ్యబద్ధమైన ప్రక్రియేనా..? ఇదే నా ప్రశ్న..' అని థరూర్ అన్నారు.

# ప్రేమ గురించి భావోద్వేగాన్ని వ్యక్తం చేసిన నటి త్రిష



**చెన్నై:** ఫిల్మ్ స్టార్ త్రిషతన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష ఇవాళ తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాషన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.

# బంగ్లా సరిహద్దులో కంచె నిర్మాణం కోసం అవసరమైన భూమి బీఎస్‌ఎఫ్‌కు బదిలీ



**కోల్‌కతా :** భారత్- బంగ్లాదేశ్ సరిహద్దుల మధ్య కంచె నిర్మాణం కోసం అవసరమైన భూమిని బీఎస్ ఎఫ్‌కు బదిలీ చేస్తూ బంగాల్ నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 45 రోజుల్లో భూ మిని కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు అప్పగించే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు బంగాల్ ముఖ్య మంత్రి సువేందు అధికారి అధ్యక్షతన సోమ వారం జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం 'ఆయుష్మాన్ భారత్'ను బంగాల్‌లో తక్ష ణమే అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సువేందు అధికారి తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకొని, త్వరలోనే బంగాల్ ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తో కుదుర్చుకోవాల్సిన అవసరమైన ఒప్పందాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి కృషిక్ బీమా యోజన, ూవీ ూు=×, విశ్వకర్మ పథకం, 'బేటీ బచావో బేటీ పఢావో', 'ఉజ్వల యోజన' వంటి కీలక కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో చురుగ్గా అమలు చేసే ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు.జనగణన ప్రక్రియను సోమవారం నుంచి ప్రారంభంపాఠశాల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్య ర్థుల గరిష్ట వయోపరిమితిని 5 ఏళ్ల పాటు పెంచు తున్నట్లు సువేందు అధికారి వివరించారు. కొన్ని నెలలుగా బంగాల్‌లో పెండింగ్‌లో ఉన్న జనగణన ప్రక్రియను సోమ వారం నుంచి ప్రారంభిస్తున్నట్లు చెపా ్పరు. గతేడాది జూన్‌లో కేంద్రం జారీ చేసిన జనగణన నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టిం దని సువేందు అధికారి ఆరోపించారు. జాతీయ, రాష్ట్ర క్యాడర్ శిక్షణ ఇప్పించాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నా మన్న సువేందు అధికారి, దీనికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించినట్లు వెల్లడించా రు. గత ప్రభుత్వం నిలిపివేసిన కొత్త క్రిమినల్ చట్టాలను బంగాల్‌లో అమలు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు సువేందు అధికారి తెలిపారు.అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను నిలిపివేయం : సీఎంఅటు బీజేపీకి చెందిన 321 మంది అమరవీరులకు కూడా మంత్రి వర్గం నివాళులు అర్పించింది. అమరవీరుల కుటుం బాలకు ప్రభుత్వం అండగా నిలుస్తు ందని, రాజకీయ హత్యలకు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఏ సామాజిక సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివే యబోమని సువేందు అధికారి స్పష్టం చేశారు. 'లక్ష్మీర్ భండార్' వంటి సామాజిక పథకాలు యథావిధిగా కొనసాగుతాయని పరోక్షంగా హామీ ఇచ్చారు. ఏదైనా పథకం 30 ఏళ్ల క్రితం లేదా కేవలం 10 ఏళ్ల క్రితం ప్రారంభమైందా అనే విషయంతో సంబంధం లేకుండా అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. అయితే, ఈ పథకాల కింద ప్రయోజనాలను పొందుతుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

# రాజకీయ పార్టీల్లో సర్ భయాలు !

సర్ ప్రక్రియ పేరు చెబితేనే రాజకీయ పార్టీల్లో గుబులు పుడుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో త్వరలోనే సర్ ప్రక్రియ మొదుల కానుంది. దీంతో ఓటర్ల ఏరివేత చేపడతారు. చనిపోయిన వారి, బోగస్ ఓట్లతో పాటు, డబుల్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న ఓట్లను తొలగిస్తారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సాగింది. ఇప్పుడు ఎపి, తెలంగాణలో సాగనుంది. అయితే సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశాయి. బూత్ లెవల్లో అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించాయి. దీనినిబట్టి వీరి ఆందోళన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిజంగానే అవసరమే. అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే ఆక్షేపించాల్సిందే. అడ్డుకోవాల్సిందే. అలాగే నకిలీ ఓట్లను తొలగిండంలో కూడా రాజకీయ పార్టీలు సహకరించాలి. సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా సంస్కరించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ భయాందోళనలు వెన్నాడుతున్నాయి. ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయా రాష్ట్రాల్లో చేపట్టడం జరిగింది. అయితే జాబితాను సంస్కరించడం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకనేది ప్రశ్న.సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. రాజకీయా పార్టీలు కావాలని ఓటర్లను చేర్పిస్తుంటారు. ఇందులో బోగస్ ఓట్లు కూడా ఉంటాయి. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. అది ప్రతి ఒక్కరికి అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటర్ గా నమోదు చేసుకోవడం బాధ్యత. ఓటు వేయడం కూడా అంతే బాధ్యతగానే భావించాలి. కానీ రాజకీయ పార్టీలకు తమ బోగస్ ఓట్లు తొలగిపోతాయన్న భయం పట్టుకుంది. బెంగాల్, బాహార్‌లలో చొరబాటుదారులను ఓటర్లు చేర్చారు. అలా లక్షల్లో ఓట్లు చేరిపోయాయి. అందుకే ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నేతలు లబోదిబోమన్నారు. అర్హులు అనర్హులవటం, లేక ఇప్పుడు అనర్హులు భవిషత్తులో అర్హులవ్వటం జరగరాదు. ఓటరు మరణించినప్పుడు వాటిని తొలగగించాలి. అలాగే అనర్హులు లేదా ఇతర దేశీయులు ఉన్నప్పుడు కూడా వాటిని తొలగించాలి. అందుకే సర్ ప్రక్రియ అదే పనిచేస్తుంది. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పుడు. కూడా తొలగించడం సరైన చర్యనే. ఉమ్మడి ఎపిలో ఆంధ్రావాళ్లవి తెలంగాణలో కూడా ఓట్లు ఉండేవి. రెండు విడతల ఎన్నికలు జరిగినప్పుడు ఇక్కడా, అక్కడా ఓటేసిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటివి సహేతుకమైన కారణాలుగా గుర్తించి తొలగించాల్సి ఉంటుంది. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. రాజకీయ పార్టీలు ఇలాంటి వారి విషయంలో సమాచారం అందచేయాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. ఇందులో బంగ్లా నుంచి దొంగచాటుగా వచ్చిన వారే 90శాతం మంది ఉన్నారు. ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్‌కార్డు, ఒకే పాస్‌పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం అయ్యేదా అయినా ఎన్నికల సంఘం ఆధునిక



సాంకేతికతను ఉపయోగించడం లేదు. ఓటరు తమ అడ్రస్‌ను మార్చుకునే వెసులబాటు ఉండాలి. ఆధార్, ఫోన్ నంబర్ లింక్ అయితే సమస్య రాదు. తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్‌లైన్ వెసులు బాటు కల్పించగలిగితే మరీ మంచిది. బ్యాంకు ఖాతా, పాన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా దొంగ ఓట్లను అరికట్టవచ్చు. ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాగలిగితే ఇక పంచాయితీయే ఉండదు. ఇలా చేస్తే.. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ అవసరం రాకపోవచ్చు. ప్రజాస్వామ్య పక్రియను పూర్తిగా పటిష్టం చేయగలుగుతాం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి అధునాతన ఆలోచనలకు పూనుకోవాలి. అప్పుడు ప్రక్షాళనతో పిలేకుండా మరణించిన వారి పేర్లను తొలగించటం సులభం కాగలదు. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒకే ఓటు కలిగి ఉండేలా పక్కాగా ఓటరు కార్డును రూపొందించాలి. ఓటుకు పక్కాగా ఆధ్యార్ తరహాలో నంబర్ కేటాయించాలి. ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన రాజకీయ పార్టీల్లోనే లేదు. అందువల్ల ముందుగా పక్కాగా ఓటు నమోదు జరగాలి.

దానికి పక్కాగా కార్డు ఉండాలి. నంబరుతో కూడిన ఆధార్, పాన్ తరహా కార్డులను జారీచేయాలి. రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. కానీ దొంగఓట్లకు అలవాటు పడ్డ పార్టీలు అందుకు ముందుకు రావడం లేదు. అందుకే సర్ ప్రక్రియ పేరు చెప్పగానే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిస్తున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయ.

## ఆర్థిక పరిస్థితిపై దిగజారి మాట్లాడవద్దు

**• కొత్త సిఎం విజయ్‌కు స్టాలిన్ హెచ్చరిక**



**చెన్నై,మే11:** తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేసి 24 గంటలు గడవకముందే ప్రతిపక్షాలు ఆయనపై విమర్శలకు దిగాయి. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే.స్టాలిన్ విజయ్ ప్రసంగాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక పనితీరును విమర్శించడంపై సీఎం విజయ్‌ను హెచ్చరించారు స్టాలిన్. అప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న విజయ్ మాటల్ని తప్పుబట్టిన ఆయన.. అబద్ధపు ప్రచారాలు ఆపాలంటూ చురకలంటించారు. 'ప్రభుత్వం వద్ద డబ్బులేదని వెంటనే చెప్పడం ప్రారంభించవద్దు. డబ్బు ఉంది.. కావాల్సింది దానిని ప్రజలకు ఇవ్వాలనే సంకల్పం, పాలించే సామర్థ్యం. ఐదేళ్లుగా కొవిడ్, వరదల వంటి సంక్షోభాలు సహా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోరాడుతూనే.. మేం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం. 'గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పును వదిలేసి ఖజానాను ఖాళీ చేసింది' అనే ఆరోపణను మీ మొదటి ప్రసంగంలోనే ప్రస్తావించారు. నిజానికి రాష్ట్రంలో అప్పు పరిమిత స్థాయిలోనే ఉంది. ఫిబ్రవరి బ్జడెట్‌లోనే మేం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని స్పష్టంగా వివరించాం. ఆ విషయం మీకు తెలియదా మీకు ఓటు వేసిన ప్రజలను మోసం చేసి.. విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయవద్దు! 'ఆచరణాత్మకంగా సాధ్యమయ్యే వాగ్దానాలు మాత్రమే ఇస్తాను' అని చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు.. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాలనను ప్రారంభిస్తున్నారు. మాలాగే మీరు కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేర్చాలనే మెళకువలను త్వరలోనే తప్పకుండా నేర్చుకుంటారని నమ్ముతున్నాను. మీకు ఓటు వేసిన ప్రజలతో పాటు నేనూ అదే ఆశిస్తున్నాను. మీ పాలనలో తమిళనాడు అభివృద్ధి ప్రస్థానం కొనసాగాలని మరోసారి నా శుభాకాంక్షలు!' అని తన సందేశాన్ని ముగించారు స్టాలిన్. కాగా.. కేంద్రంలో డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన కాంగ్రెస్ మద్దతుతో నిన్న(ఆదివారం) టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం విజయ్‌కు ఎక్స్ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు స్టాలిన్. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విజయ్ సంతకం చేసిన ప్రకటనలను కూడా ఆయన స్వాగతించారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం వంటివి ప్రధాన ప్రకటనలలో ఉన్నాయి.

## సువేందు పిఎ హత్య కేసులో పురోగతి

**- పోలీసుల అదుపులో బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురు**



**కోల్‌కతా,మే11:** పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ హత్య కేసులో పురోగతి సాధించారు పోలీసులు. బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారణ నిమిత్తం అర్ధరాత్రి వేళ బెంగాల్‌కు తరలించినట్టు సమాచారం. నిందితులలో ఒకరు టోల్ ప్లాజా వద్ద యూపీఐ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు చేయడంతో దర్యాప్తు అధికారులు వారి కదలికలను గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు బిహార్‌లోని బక్సర్‌కు చెందినవారు కాగా, మరొకరు యూపీలోని బల్లియా వాసి. అయితే.. అతను కూడా బక్సర్‌లోనే నివసిస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కాగా.. బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఈ నెల 6న రాత్రి.. సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. కోల్‌కతా నుంచి తన స్కార్పియో వాహనంలో వెళుతున్న చంద్రనాథ్‌ను డోరియా రహదారిపై హత్య చేశారు. ఆయన వాహనాన్ని ఓ కారు అకస్మాత్తుగా ఓవర్ టేక్ చేయగా బైక్‌పై ఉన్న నిందితులు కారు ఎడమవైపు నుంచి వచ్చి నేరుగా చంద్రనాథ్‌పై కాల్పులు జరిపడంతో ఆయన మృతిచెందారు. ఈ ఘటనలో రథ్ డ్రైవర్‌కు కూడా బు÷–లలెట్ తగలడంతో గాయాలయ్యాయి. ఆయన్ను కోల్‌కతా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

**- ఇలాంటి వారు దేశాన్ని నడపడం కష్టం**

**- ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ,మే11:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మోదీ జవాబుదారీతనాన్ని కోల్పోయారని అన్నారు. ప్రజలు ఏం కొనాలో.. ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారంటూ మండిపడ్డారు. తెలంగాణ సభలో మోదీ చెప్పినవి ప్రబోధాలు కావని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు అని అన్నారు. రాజీపడిన ప్రధాని మోదీ.. దేశాన్ని నడపడం కష్టమన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైనే నెట్టేస్తున్నారని, ఆయన మాత్రం జవాబుదారీతనం నుంచి తప్పించుకు తిరుగు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయని తెలిపారు. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోం దని వెల్లడించారు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలు పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగిం చాలని కోరారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను విని యోగించాలని.. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటిం గ్‌లు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాను విని యోగించాలన్నారు. ఇవన్నీ కూడా ప్రజలను అప్రమ



త్తం చేసేవిగా లేవని రాహుల్ అన్నారు. కేవలం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమని అన్నారు.

## పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు

**తొలి మూడు ఫలితాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంస**

**ఒక్కొక్కరికి 5వేల చొప్పన నగదు అందించిన గద్దె దంపతులు**

**విజయవాడ,మే11:** పదో తరగతిలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనురాధ దంపతులు సత్కరించారు. నలభై మంది విద్యార్థులను సత్కరించి, ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున రెండు లక్షల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు, సంపద యువతే అని కూటమి ప్రభుత్వం బలంగా నమ్ముతోందన్నారు. మంత్రి లోకేశ్ తన విద్య అనుభవాన్ని ఉపయోగించి 100 రోజుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులతో విజయం సాధించారని కొనియాడారు. రౌడీయిజం, మాఫియా, హింస ఉన్న ప్రాంతాలు, దేశాలు సర్వనాశనం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రప్పా రప్పా అంటూ యువత జీవితాలని నాశనం చేసే పార్టీకి శాశ్వతంగా చరమగీతం పాడాలన్నారు. అటువంటి వాతావరణానికి దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని గమనించిన ప్రజలు, తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీని అందించారన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం అనేది కేవలం వ్యక్తి కోసం కాదని.. అది రాబోయే తరాల పిల్లల భవిష్యత్తు కోసమని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు.యువతకు ఉజ్వల



భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు. అమరావతి నగరం ఆంధ్ర రాష్ట్రం మొత్తానికి ఉపాధి కల్పించే నగరంగా మారబోతోందన్నారు. కూటమి ప్రభుత్వం తన అజెండాలో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇప్పటికే అనేకమందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. రాజకీయ సిఫార్సులు, లంచాలకు తావులేకుండా, ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగానే టీచర్లను ఎంపిక చేస్తున్నారని తెలిపారు. బదిలీల విషయంలో కూడా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువును ఎక్కడా ఆపవద్దని... ఫీజుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడించారు. మరి కొంతమందికి స్ఫూర్తిని కలిగిస్తూ దాదాపుగా 40 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే గ్దదె రామ్మోహన్ సత్కారం చేశారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గ్దదె అనురాధ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన ప్రతి ఒక్కరితో పాటు, ఉపాధ్యాయుల ను సన్మానించారన్నారు. విద్యకు ఉన్న ప్రాధాన్యం సీఎంకు తెలుసు కాబట్టే డీఎస్సీలో మొట్టమొదటగా 16 వేల మంది టీచర్లను అపాయింట్ చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీ మీదనే చేశారన్నారు. విద్యలో ఎన్నో సంస్కరణలను మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. 100 రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులందరినీ ఆ ఎ÷–లాన్‌లోకి తీసుకువెళ్లి మంచి ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు. నేడు ప్రభుత్వ బడుల నుంచి వచ్చిన పిల్లలను పేపర్‌లో చూడటం పట్ల రాష్ట్ర ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని అనురాధ అన్నారు. మరికొంత మంది విద్యార్థులకు, ఎంతో మంది తల్లిదండ్రులకు స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం ఇది అని చెప్పుకొచ్చారు. సమిష్టి కృషి, చంద్రబాబు ముందడుగు, లోకేశ్ సంస్కరణలు, ఉపాధ్యాయులు దాన్ని అనుసరించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

మంగళవారం, మే 12, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## అక్కడ స్త్రీ రూపంలో హనుమంతుడు – ఇక్కడ ఆరు అంగుళాల అంజనీసుతుడు!

హనుమంతుడు అద్వితీయ శక్తికి, అచంచల భక్తికి తార్కాణం. వినయానికి, అభయానికి నిలువుటద్దం. అబ్బురపరిచే ఆయన గుణగణాలు మానవాళికి మార్గదర్శకాలు. రామబంటు తత్వం అద్భుతం, ఆదర్శప్రాయం. అంతేకాక అష్టసిద్ధులకు అధిపతి. నవ వ్యాకరణాలను పఠించిన ఈశ్వర సంభూతుడు కూడా. అభయాంజనేయుడిగా, కార్యసిద్ధుడిగా కొలిచే ఈ రామబంటుకు ఊరూరా క్షేత్రాలే. మరో రెండు రోజుల్లో హనుమజ్జయంతి రానుంది. ఈ సందర్భంగా దేశంలో ప్రత్యేకంగా విరాజిల్లుతున్న కొన్ని బజరంగబలి దేవాలయాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

యంత్రంలో బందీగా హనుమంతుడు :
వ్యాసతీర్థులు మధ్వమత సిద్ధాంతకర్తతో పాటు పవనసుతుడి భక్తుడు. ఈయన భారతదేశంలో దాదాపు 732 హనుమంతుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వాటిల్లో ఒకటి కర్ణాటకలోని హంపిలో ఆంజనేయ పర్వతంపైన తుంగభద్రా నదీ తీరంలో ఉన్న యంత్రోద్ధారక హనుమాన్ మందిర్. ఈ దేవాలయంలో స్వామి స్వయం భువుగా షట్‌యంత్రంలో కొలువుదీరిన వైనం ఆసక్తికరం. వ్యాసతీర్థులు ఈ ప్రాంతంలో తపస్సు చేసేటప్పుడు ఇక్కడున్న బండరాయిపైన ఆంజనేయుడి చిత్రాన్ని గీసి పూజించేవారట. విచిత్రంగా పూజ ముగిసిన వెంటనే ఆ చిత్రం మాయమైందట. ఇలా పన్నెండు రోజులయ్యాక వ్యాసతీర్థులు షట్‌కోణాన్ని గీసి, అందులో హనుమంతుడి రూపాన్ని చిత్రించి పూజించారు. దీనితో అది అదృశ్యం కాలేదట. అప్పటినుంచీ ఆంజనేయుడు యంత్రోద్ధారక మూర్తిగా ధ్యానముద్రలో పూజలు అందుకుంటున్నాడని ప్రతీతి.ఆంజనేయుడు ఆజన్మ బ్రహ్మచారి. కానీ ఈ పవనసుతుడిని స్త్రీ రూపంలో అలంకరించి, మాతా హనుమాన్‌గా పూజించే ఆలయం ఛత్తీస్?గఢ్?లోని రత్?నపూర్?లో ఉంది. ఇక్కడ గిరిజాబంధ్ హనుమాన్ క్షేత్రంలో స్వామి వారు స్త్రీ రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. దీనికి వెనుక ఓ చరిత్ర దాగి ఉంది. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని పాలించిన పృథ్వీదేవ్‌జు అనే రాజు కుష్ఠువ్యాధి బాధితుడు. స్వస్థత కోసం ఆంజనేయుడిని పూజించాడు.

కొన్ని రోజుల తర్వాత పృథ్వీదేవ్?జుకు స్వామి కలలో కనిపించి, తన విగ్రహం ఉన్న ప్రాంతం ఉనికిని తెలియజేసి దేవాలయాన్ని నిర్మించమన్నాడట. రాజు సైన్యంతో వెళ్లి వెతికితే స్త్రీరూపంలో ఉన్న వానరవీరుడి మూర్తి కనిపించిందట. ఆ విగ్రహాన్నే ప్రతిష్ఠించడంతో నేటికీ ఈ సదా బ్రహ్మచారి స్త్రీ రూపంలోనే దర్శనమిస్తున్నాడు. మూలమూర్తికి



ముక్కుపుడక, కుంకుమ, కొంగు తదితర అలంకరణలు చేసి శక్తిస్వరూపిణిగా కొలుస్తారు. స్వామి భుజాలపైన రామలక్ష్మణులు ఉంటారు.ఆరు అంగుళాల అంజనీసుతుడు!
:ఉత్తరప్రదేశ్?లోని అయోధ్య రామ జన్మభూమికి దాదాపు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో హనుమాన్ గఢీ మందిర్ ఉంది. ఇక్కడ స్వామివారు ఆరు అంగుళాల బాలుడిగా, తల్లి అంజనాదేవితో కలిసి దర్శనమిస్తున్నారు. అంతేకా ఈ భక్త సులభుడు అయోధ్యకు రక్షకుడు కూడా. ఈ బాల హనుమంతుడిని పూజించాకే శ్రీరాముడిని భక్తులు దర్శించుకుంటారు.రావణాసురుడి సోదరుల్లో ఒకడైన అహిరావణుడిని సంహరించేందుకు ఆంజనేయుడు – నరసింహ, గరుడ, వరాహ, హయగ్రీవులతో కలిసి పంచముఖ హనుమంతుడిగా అవతరించాడనేది ఐతిహ్యం. ఆ రూపంతోనే ఆకాశాన్ని తాకుతున్నాడా అని భ్రమింపజేసేలా 161 అడుగుల ఎత్తులో హనుమంతుడు దర్శనమిచ్చే ఆలయమే కర్ణాటక రాష్ట్రంలో ఉంది. అదే తూమ్కూరు జిల్లాలోని బిదనగెరెలో ఉండే పంచముఖి హనుమాన్ మందిర్. స్థానికంగా ఉండే బసవేశ్వర మఠానికి దగ్గరగా కొన్ని సంవత్సరాల ఈ దేవాలయాన్ని నిర్మించారు. ఈ గుడి పైన ఉన్న స్వామి విగ్రహం పసిడివర్ణంలో ఊరంతా కనిపిస్తూ 161 అడుగుల ఎత్తులో ఉంటుంది. అంతేకాక దేశవ్యాప్తంగా ఉన్నఎత్తైన హనుమంతుడి విగ్రహాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

అప్పులిచ్చే అవతారమూర్తి :మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రాత్లాం జిల్లా, బిబడోడ్ గ్రామంలో అప్పులు ఇచ్చే హనుమాన్ ఆలయం ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం స్థానికులు హనుమంతుడి ఆలయాన్ని నిర్మించుకున్నారు. ఆ తర్వాత ఓ యాగాన్ని నిర్వహిస్తే ఎక్కువ మొత్తంలో చందాలు వచ్చాయట. అందులో కొంత నగదును ఆలయ నిర్వాహకులు సామాజిక శ్రేయస్సును ఆకాంక్షించి, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేవారికి చేబదులుగా ఇచ్చారట. దాన్ని తీసుకున్నవారు లాభాలు ఆర్జించడంతో నగదును తిరిగి ఇచ్చేశారట. అంతేనా స్వామి ఖాతా నుంచి కొంత సొమ్మును అప్పుగా తీసుకుని ఏ పని తలపెట్టినా విజయం కలుగుతుందనే నమ్మకమూ ఏర్పడింది. దీంతో పేదలే కాదు, ధనికులూ అప్పుకోసం రావడం మొదలుపెట్టారు. దాంతో ఆలయ నిర్వాహకులు వడ్డీకి నగదు ఇవ్వడం ఆరంభించారు. ఏడాదికల్లా భక్తులు సొమ్మును దేవాలయానికి తిరిగిచ్చేస్తారు. అలా వచ్చే వడ్డీని దేవాలయ అభివృద్ధికి, నిర్వహణకు వాడుతున్నారట.

## కాకతీయుల కళా వైభవానికి అద్దం 'కూసుమంచి గణపేశ్వర' క్షేత్రం- ఒక్క దర్శనంతో కొండంత ఆపదలు దూరం!

మహాదేవుడు వెలసిన ఆలయాలు తెలుగు రాష్ట్రాల్లో కోకొల్లలుగా ఉన్నప్పటికీ కొన్ని ఆలయాల చారిత్రక నేపథ్యం కారణంగా అవి ఎంతో ప్రసిద్ధి చెందాయి. పిలిస్తే పలికే దైవం శివుడు. కాసిని నీళ్లతో అభిషేకం చేస్తే చాలు వరాలిచ్చే దైవం భోళాశంకరుడు. తన భక్తులను ఆపదల నుంచి గట్టెక్కించే ఈశ్వరునికి ఎందరో రాజులు ఆలయాలు నిర్మించి తమ భక్తిని చాటుకున్నారు. అలంటి ఓ చారిత్రక ప్రసిద్ధి చెందిన ఓ ఆలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.శివ భక్తులు ఈ రాజులుకా కతీయుల కాలంలో శివాలయాల నిర్మాణం విస్తృతంగా జరిగింది. కాకతీయ రాజులు శివ భక్తులు కావడంతో, అనేక ప్రాంతాల్లో శివాలయాలను నిర్మించి ఆ ఈశ్వరునిపై తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. కాకతీయులు శివాలయాలను, ఆ ఆలయాల్లో ప్రతిష్ఠించిన శివలిం గాలను తమ దైన శైలిలో రూపొం దించారు. అందువలన ఆ ఆలయాలను చూడగ ానే అవి కాకతీయుల కాలం నాటివని చెప్పవచ ్చు. ఆ విధంగా కాకతీయుల నిర్మాణశైలిలో ఆకట్టుకునే శివాలయమే కూసుమంచి శివాలయం. అలనాటి కాకతీయుల వైభవాన్ని చాటే ఈ ఆలయ విశేషాలు చూద్దాం. కూసుమంచి శివాలయం ఎక్కడుంది? కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఈనాటికీ విరాజిల్లుతున్నాయి. అలాంటి క్షేత్రాలలో తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో వెలసిన 'కూసుమంచి' శివాలయం కూడా ఒకటి. ఈ ఆలయాన్ని గణపతిదేవుడు నిర్మించినట్టు ఆలయంలో లభించే శాసనాల ఆధారంగా తెలుస్తోంది.విజయాలకు కృతజ్ఞ తగాకూసుమంచి రామలి ంగేశ్వర స్వామి ఆల యాన్ని 11–12వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారు. కాకతీయుల రాజైన గణపతి దేవునికి శివుడంటే అపారమైన భక్తి. యుద్ధాలలో తనకి అనేక విజయాలను కట్టబెట్టిన స్వామి వారి పట్ల కృతజ్ఞతతో ఆయన ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చెబుతారు. గణపతిదేవుడు కాలంలో కూసుమంచి రామలింగేశ్వరస్వామిగా పూజలందుకున్న శివుడు, గణపతిదేవుని తరువాతి కాలంలో ఆయన పేరును కలుపుకుని 'గణపేశ్వర స్వామి'గా ప్రసిద్ధిచెందాడు.ఆలయ నిర్మాణ శైలిగణపేశ్వరాలయం కూసుమంచి బస్ స్టాండ్ నుండి 1.7 కి.మీ దూరంలో ఉంది. కాకతీయులు రాజ్య అవసరాల కోసం, ఆధ్యాత్మిక ప్రశాంతత కోసం నిర్మించిన ఆలయాలలో ఒకానొక పురాతన చారిత్రక



ఆధారమే ఈ కూసుమంచి గణపేశ్వరాలయం. ఈ ఆలయంలో ప్రకటితమయ్యే కాకతీయుల శిల్పరీతి అతి ప్రాచీనమైనదే కాకుండా అత్యంత విశిష్టమైనది కూడా! ఈ ఆలయ నిర్మాణంలో సిమ్మెంటు సున్నం వంటి పదార్థాలు వాడకుండా కేవలం రాళ్లను అనుసంధానం అంటే ఇంటర్ లాకింగ్ విధానంలో నిర్మించడం విశేషం. పెద్ద పెద్ద రాళ్లకు గాడులూ, కూసాలు పద్ధతిలో బిగింపు చేయడం ద్వారా ఆలయాన్ని మొత్తం నిర్మించారు.ఆలయ విశేషాలుగణపేశ్వర ఆలయం అలనాటి కాకతీయుల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. రాతి పలకల వేదికను ఒకదానిపై ఒకటి వరుసలుగా పేరుస్తూ ఆలయాన్ని నిర్మించడం విశేషం. ఆలయంలోని స్తంభాలను కూడా అదే తరహాలో ఒక దానిపై ఒకటి నిలుపుతూ వారు చేసిన నిర్మాణం అద్భుతం. ఎటువంటి ఆధునిక నిర్మాణ పరికరాలు లేని ఆ రోజుల్లో ఇంతటి గొప్ప నిర్మాణం చేసిన ఖ్యాతి కాకతీయులకు దక్కుతుంది. గర్భాలయంలోని ప్రతిష్టించిన అందమైన శివలింగం కాకతీయుల శిల్పకళా వైభావానికి అద్దం పడుతున్నాయి.ఇతర ఉపాల యాలుగర్భాలయంలో గణపేశ్వర స్వామిని దర్శించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో కొలువైన ఇతర ఉపాలయాలు కూడా భక్తులు దర్శించుకుంటారు. ప్రసిద్ధి చెందిన ఈ ఆలయ ప్రాంగణంలో పార్వతీదేవి, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వారికి కూడా ఉపాలయాలున్నాయి. ఇక క్షేత్ర పాలకుడైన హనుమంతుని ఆలయం కూడా ఆలయ ప్రాంగణంలోనే ఉంది. ఆధ్యాత్మిక ఆనందంచుట్టూ కొండలు, ప్రకృతి సౌందర్యం మధ్య నెలకొని ఉండే ఈ ఆలయం ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదాన్ని కూడా పంచుతుంది. అందుకే ఈ ఆలయం ఆధ్యాత్మికంగానే కాకుండా చారిత్రక పర్యాటక చెందింది.పూజోత్సవాలుశివుడికి సోమవారం అంటే ఇష్టం కనుక ఇక్కడ ఈ రోజున ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తుల రద్దీ కూడా సోమవారం రోజు ఎక్కువగా వుంటుంది. ఇక గణపేశ్వరం క్షేత్రంలో ప్రధాన పండుగ మహాశివరాత్రి. 'మహాశివరాత్రి' సందర్భంగా ఇక్కడ విశేష పూజలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా ఆంధ్రప్రాంతం నుంచి కూడా భక్తులు విశేషంగా తరలి వస్తారు. ఇక కార్తిక మాసం నెల రోజుల పాటు ఆలయంలో దీపోత్సవాలు జరుగుతాయి.ఎలా చేరుకోవాలి?తెలంగాణలోని ఖమ్మం పట్టణానికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రైలు, బస్సు సౌకర్యాలున్నాయి. ఖమ్మం నుంచి గణపేశ్వరం చేరుకోవడానికి బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.

ఒక్క దర్శనంతో కొండంత ఆపదలను కూడా తొలగించే దేవునిగా గణపేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. గణపేశ్వర స్వామిని ఒక్కసారి దర్శించి పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం.మనం కూడా గణపేశ్వర స్వామిని దర్శించి అభీష్ట సిద్ధిని పొందుదాం. ఓం నమః శివాయముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.


## చిన్న వయసులోనే "చర్మం ముడతలు" పడుతోందా? – కారణాలు ఇవే కావచ్చట!

కొంతమందికి చిన్నవయసులో ముఖం ముడతలు పడుతుంది. దీనివల్ల వారు వయసు మళ్లిన వారిలా కనిపిస్తుంటారు. ముఖంపై ముడతలు రావడానికి కాలుష్యం, ఒత్తిడి, పోషకాహార లోపం ఇలా ఏదైనా కారణం కావచ్చంటున్నారు నిపుణులు. వీటికి తోడు మనం రోజు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ముడతలకు కారణమవుతాయని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం !మోతాదుకు మించి వద్దు : షుగర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కొంతమ ందిలో చర్మం ముడతలు పడుతుందని చెబుతు న్నారు. మోతాదుకు మించి షుగర్ తీసుకోవడం వల్ల చర్మం మృదుత్వాన్ని కోల్పోయి ముడతలు పడడం మొదలవుతుందని వివరిస్తున్నారు. శరీరంలోని అన్ని చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు ఈ ప్రక్రియ వేగవంతమవుతుం దని పేర్కొంది.'అపరాధ భావం'తో బాధ పడుతున్నారా? – అతిగా ఆలోచించొద్దంటున్న నిపణులు!వాటిని పూర్తిగా దూరం పెట్టద్దు : చర్మం అందంగా, మృదువుగా కనిపించడానికి తగిన పరిమాణ ంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా అవసర మని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలా మంది బరువు పెరుగుతామన్న భయంతో కొవ్వు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారని.. ఫలితంగా, వీటి ద్వారా లభించే ఒమేగా –3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి అందవని పేర్కొంటు న్నారు. ఈ యాసిడ్స్ చర్మం యవ్వనంగా ఉండ ేందుకు, మెదడు చురుగ్గా పని చేయడానికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచిసు న్నారు. అందుకే, ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలనూ అవసరమైన మేరకు ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా ఒమేగా–3, ఒమేగా–6 పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు.. చర్మంలోని వాపును తగ్గించి దృఢమైన, యవ్వనమైన ఛాయను ఇస్తాయని పేర్కొంది.ఒక పక్కకే నిద్రపోతున్నారా?: ఒక్కోసారి నిద్రపోయే విధానం కూడా చర్మం ముడతలు పడడానికి కారణం కావచ్చని



నిపుణులు చెబుతున్నారు. చాలా మందికి ఒక పక్కకే తిరిగి పడుకునే అలవాటు ఉంటుంది. ఇలా రోజూ ఒకే దిశలో నిద్రపోవడం వల్ల ఆ వైపు ఉన్న చర్మం మృదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకా కుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నా రు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుంటారు. అంతే కానీ, ఆ సబ్బు చర్మానికి సరిపడుతుందా లేదా అని మాత్రం ఆలోచించరు. ఇలా చేయడం వల్ల కూడా ఒక్కోసారి చర్మం ముడతలు పడే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అందుకే, శరీరతత్వానికి సరిపోయే సబ్బును ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ విషయంలో అవసరమైతే సౌందర్య నిపుణులను సంప్రదించచద్మృదుత్వాన్ని కోల్పోతుందని పేర్కొంటున్నారు. కొంతమంది చెంపలను దిండుకు ఆనించి పడుకుంటారు. అలాకా కుండా తలను ఆన్చి నిద్రపోవాలని సూచిస్తున్నా రు. ఎందుకంటే, తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే ఉంటుందని తెలియజేస్తున్నారు.బ్రాండ్ ఒక్కటే సరిపోదు : మనలో చాలా మంది సబ్బును కొనేటప్పుడు బ్రాండ్?ని బట్టి ఉపయోగిస్తుం మేలని సలహా ఇస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా అసలు పురాణాలు చెప్పే నిజం ఏంటి?




హిందూ సంప్రదాయంలో పూజలకు, వ్రతాలకు ఎంత గొప్ప స్థానం ఉందో తీర్థయాత్రలకు కూడా అంతే గొప్ప స్థానముంది. తీర్థయాత్రల వల్ల పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తీర్థయాత్రలు చేయాలని పురాణాలు చెబుతున్నాయి. పురాణ పురుషులెందరో తీర్థయాత్రల వలన ముక్తి పొందారని తెలుస్తోంది. ఈ సందర్భంగా తీర్థయాత్రలు ఎందుకు చేయాలి? తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా? అనే ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### తీర్థయాత్రలు ఎవరు చేయాలి?

సాధారణంగా క్షేత్ర దర్శనం అనేది వయసుమళ్లిన వాళ్లు మాత్రమే చేయాలని అనుకుంటూ ఉంటారు. నిజానికి పుణ్య తీర్థాలు వయసులో ఉండగానే దర్శించాలి. ఆ జ్ఞాపకాలు పంచే అనుభూతిని వయసుమళ్లిన తరువాత అనుభవించాలి. వయసు మళ్లిన తరువాత కావాల్సినంత సమయం ఉంటుంది కానీ శరీరం సహకరించకపోవచ్చు. ఒంట్లో సత్తువ ఉన్నప్పుడు దివ్య క్షేత్రాలు దర్శిస్తూ పుణ్యం సంపాదించుకోవాలి.

### తీర్థయాత్రలు ఆవశ్యకత

సర్వాంతర్యామి అయిన భగవంతుని వెదుక్కుంటూ అంతంత దూరాలు వెళ్లడం అవసరమా? అనుకునేవారు లేకపోలేదు. దేవుడు అడుగడుగునా వున్నాడు నిజమే కానీ పుణ్య క్షేత్రాలకు స్థల మహాత్మ్యం ఉంటుంది. దేవతలు, ఋషులు, మహా పురుషుల పాద ధూళితో ఆ ప్రదేశాలు మరింత పవిత్రమమై ఉంటాయి. అక్కడి నీరు ఎన్నో ఔషధ గుణాలు సంతరించుకుని ఉంటుంది. అందుకే పుణ్యక్షేత్రాల సందర్శనకు భారతీయ సంప్రదాయం పెద్ద పీట వేసింది.

### పురాణ పురుషులు చేసిన తీర్థయాత్రలు

వనవాసం సమయంలో పాండవులు శ్రీకృష్ణుని ఆదేశం మేరకు అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించినట్లుగా మహా భారతంలో వివరించి ఉంది. అలాగే పరశురాముడు, ఇతర పురాణ పురుషులు, మహర్షులు ఎందరో తీర్థయాత్రలు చేసి ముక్తిని పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీరాముడు కూడా రావణ సంహారం తరువాత బ్రహ్మహత్యా దోషం పోగొట్టుకోవడానికి అనేక తీర్థయాత్రలు చేసినట్లుగా తెలుస్తోంది. సాక్షాత్తు పరమశివుడే బ్రహ్మ శిరస్సు ఖండించిన పాపాన్ని పోగొట్టుకోవడానికి బ్రహ్మ కపాలం చేత ధరించి అనేక పుణ్యక్షేత్రాలు దర్శించినట్లుగా శివపురాణంలో వివరించి ఉంది. మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధానికి ముందు బలరాముడు కూడా తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా వివరించి ఉంది.

### చరిత్ర చెప్పిన సత్యం

ఇలా మన పురాణాలు, ఇతిహాసాల్లో తీర్థయాత్రలు చేస్తూ మోక్షాన్ని పొందిన వారు అనేకమంది కనిపిస్తారు. రామాయణంలో అంధులైన తన తల్లిదండ్రులను కావడిలో మోసుకుని వెళ్తూ తీర్థయాత్రలు చేయించిన శ్రవణ కుమారుని కథ మనందరికీ తెలిసిందే! అలాగే మనుచరిత్రలో సిద్ధుడు తీర్థయాత్రలు చేసి కేదారేశుని, హింగులాంబిక దేవిని దర్శించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇలా తీర్థయాత్రలతో ముక్తి పొందిన వారి గురించి మన పురాణేతిహాసాలు వివరిస్తున్నాయి.

### పుణ్యం – పురుషార్థం

ఆధ్యాత్మిక చింతన పెంచే తీర్థయాత్రలు పుణ్యపురుషార్థాల సాధనకు సోపానాలు. యాత్రల ద్వారా పుణ్యం లభిస్తుందన్న విషయం తెలిసిందే! అయితే పురుషార్థం అంటే ఏమిటి? వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానాలు, ఆ ప్రాంతాల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలుగుతుంది. అంతేకాదు తీర్థయాత్రలు చేసే సమయంలో ఇతర యాత్రికులతో కలిసిమెలిసి ఉండడం వలన సామాజిక సంబంధాలు కూడా మెరుగు పడతాయి. దీనినే పురుషార్థం అంటారు.

### పఠనం, శ్రవణం కూడా మోక్ష కారకము!

తీర్థక్షేత్రాలను దర్శించడం మాత్రమే కాదు వాటి గురించిన విశేషాలు చదవడం, ఇతరులకు ఆ వివరాలు వివరించి చెప్పడం, ఇతరుల ద్వారా క్షేత్ర మహత్యాన్ని వినడం వంటివి కూడా మోక్ష కారకలే అని శాస్త్రం చెబుతోంది.

### దర్శనీయ స్థలాలు

ఇక మన దేశంలో తీర్థయాత్రలు గా భావించే పుణ్య ప్రదేశాలు అనేకం ఉన్నాయి. అలాంటి దర్శనీయ స్థలాల్లో ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, పంచారామాలు, చార్ ధామ్, పంచభూత క్షేత్రాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరు సప్త మోక్ష ధామాలుగా ప్రసిద్ధి చెందిన అయోధ్య, మథుర, కంచి, మాయ, అవంతి, కాశీ, ద్వారకా అనే సప్త మోక్ష క్షేత్రాలను తప్పకుండా దర్శించాలని అంటారు.

### తీర్థయాత్రల్లో ఎలా మెలగాలి?

పుణ్యం కోసం చేసే తీర్థయాత్రలలో ఎలా నడుచుకోవాలో మన ధర్మశాస్త్రం చెప్పింది. తీర్థయాత్రలు చేసే సమయంలో అసూయ, ద్వేషం, అసత్యం అనే దుర్గుణాలను విడిచి పెట్టాలి. శక్తికొద్దీ దానధర్మాలు లభిస్తాయి. అదే ముక్తిమార్గం.

### శుభం భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. న్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# చీపురు కట్ట

ఇంట్లో ఓ మూలన..
మౌనంగా నిలబడి..
తనను చులకనగా చూసినా..
చెత్తను చూసి నిద్ర లేచి..
మహిళ చేతిలోకి చేరి..
ఒళ్లు వంచి పడగవిప్పి..
చెత్త చెదారాన్ని తోసేస్తూ..
తన తనువు అరిగినా..
తాను కుచించుకుపోయినా..
ఇంటి పరిసరాల శుభ్రతే..
ఏకైక లక్ష్యంగా చేసుకొని..
కుటుంబ సంక్షేమం కోరే..
గృహ ఆరోగ్య ప్రదాత..
చీపురు ఎంత త్యాగశీలో కదా !

పైకప్పును ధగధగ లాడించే..
చీపురు బహుముఖ ప్రజ్ఞాశాలి
శుచి శుభ్రతతో పాటు..
చీపురు కట్టను తిరగేస్తే..
క్రిమి కీటకాల్ని నాశనం చేసే..
పదునైన ఆయుధం అవుతుంది
దేహ శుద్ధి చేసే పనిముట్టు..
మెదడులో దాగిన చెత్తను..
తొలగించేది ధైర్యశాలి చీపురు
తెలిసి తప్పు చేసినోడి..
వీపు సాఫ్ చేసే సాధనం
అది వాడందే పూట గడవదు
చీపురు లేని ఇళ్లు ఉండదు !

మధుపాళీ

## ప్రగడవరం గ్రామంలో చింతలపూడి ఎమ్మెల్యే రోజా కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.



**ఏలూరు** :ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో, తెలుగుదేశం పార్టీ స్థాపకులు అన్న ఎన్టీఆర్ గారి విగ్రహం ఆవరణంలో, ఎమ్మెల్యే రోషన్ కుమార్ గారి జన్మదిన వేడుకలు, గ్రామస్తులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్రంపల్లి సొసైటీ చైర్ పర్సన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి ( చిన్నబాబు)పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ,తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను గానం గా విజయవంతం చేశారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం



**రామాపురం, మే.11:** రామాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ప్రకృతి వ్యవసాయ కూరగాయల మార్కెట్ను ఏర్పాటు చేసి విక్రయించడం జరుగుతుంది ప్రతి సోమవారం స్టాల్ ని ఏర్పాటు చేసి అధికారులకు మరియు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ముఖ్యంగా ఈరోజు రామాపురం మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి వచ్చి మార్కెట్ ను సందర్శించి ఉత్పత్తులన్నీ బాగున్నాయని ఇలా వారం వారం చేయడం వల్ల కొంతవరకైనా ఆరోగ్యాలతో పాటు హాస్పిటల్ కి పోయే ఖర్చు కూడా తగ్గుతుందని తెలియజేశారు. లక్కిరెడ్డిపల్లి ఏ డి ఏ జయరాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రామాపురం మండలంలో ప్రతి వారము స్టాల్ పెడుతున్నారని వినియోగదారులు కూడా బాగా కొంటున్నారని చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో రసాయన వ్యవసాయం చేయకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని అలాగే 30 రకాలు తగ్గకుండా ప్రతి రైతు వేసుకోవాలని తెలియజేశారు మార్కెటింగ్ ఎం.టి రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి మండలంలోనూ ప్రతి సోమవారం స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ఇక్కడ క్యాడర్స్ తో పాటు రైతులు కూడా ఉత్పత్తుల తెచ్చి నేరుగా విక్రయించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరామిరెడ్డి సుధాకర్ నారాయణరెడ్డి వెంకటరమణ అనిత సూరం శ్రీదేవి మరియు మండల నాయకులు దేవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ కేసులకు బెదరని వైసీపీ కేడర్..!


**-ఆత్మీయ నేతలకు చెవిరెడ్డి ఇంట ఐక్యత విందు**
**అక్రమ కేసులకు భయపడేది లేదన్న తిరుచానూరు పార్టీ నేతలు**
**రాజకీయ వేధింపులతో తమ బంధాన్ని తెంచలేరన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**తిరుపతి, మే.11** తిరుపతి సమీపంలోని చెవిరెడ్డి నివాసంలో ఆదివారం ఆత్మీయ నేతలకు ఐక్యత విందు ఏర్పాటు చేశారు. రాజకీయ వేధింపులో భాగంగా తిరుచానూరు ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఇటీవల తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. వారందరూ బెయిల్ పై విడుదలయ్యాక తమ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిశారు. ఆత్మీయ నేతలకు తన ఇంటి వద్దనే విందు ఏర్పాటు చేసి ఐక్యతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అయితే అలాంటి ఒత్తిళ్లకు, బెదిరింపులకు వైసీపీ కేడర్ భయపడదని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ వేధింపులతో తమ మధ్య ఉన్న ఆత్మీయ బంధాలను ఎవరూ తెంచలేరన్నారు. నాయకులు, కార్యకర్తలతో తమ అనుబంధం మరింత బలపడుతుందే తప్ప తగ్గదని వ్యాఖ్యానించారు.

## ఏలూరు ఆర్. ఆర్. పేట, శంకర మఠం సమీపంలో కళ్యాణి హోటల్ ల్యాండ్ మార్క్ ని ప్రారంభించిన ఏలూరు ఏమ్.ఎల్. ఏ.బడేటి.





**ఏలూరు, మే 11.** శంకర మఠం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన కళ్యాణి హోటల్ ల్యాండ్ మార్క్ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య గారితో కలసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్-ఎస్ ఎం ఆర్ పెదబాబు దంపతులు ...

# హిందూ వానర దైవం - వీర హనుమ వైభవం

**(12 మే "పెద్ద హనుమజ్జయంతి" శుభ సందర్భంగా)**

హిందువుల హృదయాంతరంగాల్లో వానర దేవుడుగా, సంకట మోచనుడిగా వీర భక్త హనుమ సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. చైత్రమాసంలో శుక్లపక్షం పూర్ణిమ తిథి రోజున, అనగా 02 ఏప్రిల్ 2026న "హనుమాన్ జయంతి"ని, అదే విధంగా 12 మే రోజున పెద్ద హనుమజ్జయంతిని భక్తకోటి అత్యంత ఉత్సాహం, ఉల్లాసం, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అనాదిగా ఆధ్యాత్మిక సాంప్రదాయంగా మారింది. రామ నవమి రోజున శ్రీరాముడు జన్మించిన కొద్ది రోజులకు హనుమాన్ జన్మించడం ఓ అద్భుత సందర్భం. శివుడి రుద్ర అవతారంగా మారుతిని పరిగణిస్తారు. మాతా అంజలి, వనరాజు కేసరి దంపతులకు సూర్యోదయ సమయాన జన్మించిన సంకట మోచనుడికి అనేక ప్రియమైన పేర్లు ఉన్నాయి. అంజని పుత్రుడు, మారుతి నందనుడు, భజరంగ్‌బలి, సంకట మోచనుడు, ఆంజనేయుడు, పవన సుతుడు, హనుమంతుడు లాంటి పలు నామాలతో భక్తులు నోరారా పిలుచుకుంటూ పునీతులు కావడం చూస్తున్నాం.

రెండు పర్యాయాలు హనుమన్ జయంతి వేడుకలు:
హిందు శాస్త్రాల ప్రకారం హనుమంతుడు నేటికీ మన మధ్య ఉంటూ భక్తుల కోర్కెలను తీర్చుతూ, సర్వాంతర్యామిగా సంచరిస్తూనే ఉన్నాడని పేర్కొనబడింది. ఏడాదికి రెండు పర్యాయాలు చిన్న, పెద్ద హనుమాన్ జయంతులను నిర్వహించుకోవడం చూస్తున్నాం. హనుమ జన్మదినాన్ని పురస్కరించుకొని చైత్ర మాస శుక్లపక్షంలో పూర్ణిమ రోజున (02 ఏప్రిల్ 2026) ఒక హనుమాన్ జయంతిని, చైత్ర పూర్ణిమ (12 మే 2026) రోజు పెద్ద హనుమజ్జయంతిని, మార్గశిర అమావాస్య రోజున (డిసెంబర్ మాసంలో) రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడి విజయంగా "హనుమ విజయం" పేరున 2వ హనుమ జయంతిని నిర్వహించుకుంటున్నాం. హనుమాన్ జయంతిని వేరు వేరు రాష్ట్రాలు వేరు వేరు తేదీల్లో జరుపుకోవడం జరుగుతున్నదని తెలుసుకోవాలి.

హనుమన్ జయంతి వేడుకలు:
హనుమాన్ జయంతి రోజున వేకువ జామున నిద్రలేసి స్నానాలు చేసి, నూతన ఎరుపు రంగు వస్త్రాలు ధరించి హనుమాన్ లేదా సీతారాముల దేవాలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకొని పూజలు నిర్వహించడం తరుచుగా కనిపిస్తుంది. హనుమన్ కీర్తిని ప్రస్తుతించడానికి మనసారా కీర్తనలు, ఉపవాస దీక్షలు, రామాయణ పఠనాలు, దాతృత్వ సేవలు, భజనలు, హనుమ విగ్రహ ర్యాలీలు, సుందరకాండ పఠనాలు, లడ్డు/బోధది/అప్పాల ప్రసాద వితరణలు, వ్రతాలు చేయడం, హనుమ విగ్రహాలకు చందన అలంకరణలు, పేదలకు/భక్తులకు అన్న ప్రసాద వితరణలు, ధ్యానాలు,ధూపదీప నైవేద్యాల సమర్పణలు, అభిషేకాలు, ఆరతి ఇవ్వడం,పూలు/పండ్ల/తాంబూల సమర్పణలు, మంత్రోచ్చరణలు, దానధర్మాలు లాంటి పూజలను భక్తకోటి భక్తిప్రపత్తులతో నిర్వహిస్తారు.

41-రోజుల హనుమన్ దీక్షలు :
తెలుగు రాష్ట్రాల్లో 41 - రోజుల పాటు చైత్ర పూర్ణిమ (02 ఏప్రిల్ 2026) నుంచి వైశాఖ శుక్లపక్ష 10వ రోజు వరకు లేదా చైత్ర పూర్ణిమ నుంచి 41వ రోజు హనుమాన్ పెద్ద జయంతి (12 మే 2026) వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో బ్రహ్మచర్యం పాటిస్తూ, కఠోర నియమనిబంధనలు, దురలవాట్లకు నిషేధం విధించుకొని భక్తిభావంతో నిర్వహిస్తారు. హనుమాన్ చాలీసా పారాయణంతో దుష్టశక్తులు తొలగి శాంతి, శ్రేయస్సులు లభిస్తాయనా ప్రగాఢంగా విశ్వసిస్తారు. సీతారాముల అత్యంత ప్రియమైన భక్తుడిగా హనుమకు పేరు ఉంది.

భక్తి, దైవిక శక్తి స్వరూపుడైన హనుమంతుడిని నిజాయితీగా సేవించడం ద్వారా భక్తులు శ్రేయస్సు, దీర్ఘాయువు, దుష్ప్రభావాల నుంచి ఉపశమనం కలుగుతాయి. హనుమాన్ సేవ చేయడం ఫలితంగా మనో బలం, సంపూర్ణ ఆరోగ్యం, శత్రువుల నుంచి రక్షణ, అడ్డంకుల నుంచి విముక్తి ప్రసాదించబడతాయి. జీవితాల్లో కష్టనష్టాల దుఃఖాలను తొలగించే హనుమాన్ జయంతి శుభ గడియల్లో మనసారా చిరంజీవి పవనపుత్రుడిని మనసారా ఆరాదిద్దాం, వారి ఆశీస్సుల దీవెనలను పొందే అర్హత సాధిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కరుణ, దయ, నిస్వార్థ సేవలకు ప్రతీకలు నర్సులు

**(12 మే "అంతర్జాతీయ నర్సుల దినోత్సవం" సందర్భంగా)**

ఆసుపత్రులు,క్లినిక్స్,కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు లాంటి ప్రదేశాల్లో అతి ముఖ్యంగా కనుపించే కరుణామయుల్లో నర్సులు వస్తారు. రోగులకు అత్యవసర వైద్య సేవలు, సిస్టర్స్ వలె ఆత్మీయ చేయూతలు, రోగులకు వైద్యంతో పాటు భావేద్వేగ విశ్వాసాలను అందించే నిస్వార్థ ఉద్యోగులు,శస్త్రచికిత్సలో సహాయం, అంకిత భావాలకు వారే ప్రతినిధులు, బేషరతుగా సాయం చేసే అమృత హస్తాలు, క్రిటికల్ కేర్, అవుట్‌పేషంట్ సేవలు, రోగుల సగం వ్యాధిని పోగొట్టదల్లే ఔషధ సపర్యలు చేస్తున్న నర్సుల అమూల్య సేవలను గుర్తించి, వారి అమూల్య సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రతి ఏట ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం 12 మే రోజున ప్రపంచవ్యాప్తంగా 1974 నుంచి "అంతర్జాతీయ నర్సుల దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం-2026 ఇతివృత్తం:
నేడు 205వ నైటింగేల్ జన్మదినం రోజున 2026 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఇతివృత్తంగా "మన నర్సులు, మన భవిష్యత్తు : నర్సుల సాధికారతతో ప్రాణాలకు సురక్ష" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నర్సుల పాత్ర వైద్య విధానంలో అవిభాజ్యమైనదిగా గుర్తించబడినప్పటికీ వారు ఎన్నో సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. నర్సు శాస్త్రీయ విద్య, పని ప్రదేశ్ పరిస్థితులు, శారీరక/మానసిక/నైతిక సమస్యలు, నాయకత్వం, వలసలు లాంటి సవాళ్ల నడుమ నర్సులు తమ విధులను నిర్వహిస్తున్నారు. రోగులకు స్వాస్థత చేకూర్చుతున్న నర్సుల శ్రేయస్సు, భద్రత ఆసుపత్రి యాజమాన్యాలు, రోగుల ప్రవర్తన మీద ఆధారపడి ఉంటాయి.

1974లో అధికారికంగా ప్రారంభమైన "ఇంటర్నేషనల్ నర్సెస్ డే" సందర్భంగా నర్సుల నిస్వార్థ సేవలను కొనియాడడం, వారికి కాలానుగుణంగా శిక్షణలు ఇవ్వడం, స్పెషలైజేషన్ విభాగాలను తెరవడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. కరుణ, దయ, నిస్వార్థత, అవిశ్రాంత సేవ చేస్తున్న నర్సులకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, వారికి తగు రీతిలో సన్మానాలు చేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# సోమనాథుడి అమృత మహోత్సవం

**("సోమనాథ క్షేత్ర పునఃప్రతిష్టకు 75 ఏండ్లు" పూర్తి అయిన శుభ సందర్భంగా)**

భారీ సంపదల నెలవుగా నిలిచిన పరమ పవిత్ర సోమనాథ పుణ్య క్షేత్రంపై ముస్లిమ్ పాలకులు 17 సార్లు దండయాత్రలు చేసి ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. క్రీ శ 1024లో గజనీ మహమ్మద్? దండయాత్రలో ఆలయం భారీగా నష్టపోయింది. స్థానికలు తిరిగి నిర్మాణాలు చేపట్టినా ఢిల్లీ పాలకులు అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ ఔరంగాజేబ్ దుష్ట పాలనల్లో ఆలయంపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో "జూనాగఢ్ సంస్థానాన్ని" భారత యూనియన్‌లో విలీనం చేయడం, తర్వాత నాటి భారత తొలి హోంశాఖ మంత్రి ఉక్కు మనిషి "సర్దార్ వల్లభాయ్ పటేల్" ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారు. సోమనాథ్ ఆలయ పునర్ నిర్మాణం 1947లో ప్రారంభమై 1951లో పూర్తి కావడంతో నాటి భారత రాష్ట్రపతి "బాబు రాజేంద్ర ప్రసాద్?" చేతుల మీదుగా ప్రారంభం అయ్యింది. నాటి నుంచి నేటి వరకు 75 ఏండ్లు పూర్తి చేసుకొని ప్రాణ ప్రతిష్ట ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుగుతున్న శుభ సందర్భంగా ప్రస్తుతం సోమనాథుడికి అమృత మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ శుభ సందర్భంగా నిర్వహిస్తున్న "సోమనాథ అమృత పర్వం" పుణ్య కార్యక్రమానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఆలయాన్ని సందర్శించడం జరుగుతోంది.

సోమనాథ జ్యోతిర్లింగ క్షేత్ర చరిత్ర:
ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ప్రథమ స్థానం గుజరాత్, సౌరాష్ట్ర అరేబియా సముద్ర తీరాన నిర్మితమైన సోమనాథ క్షేత్రానికే దక్కింది. చంద్రుడి శాప విముక్తి జరిగిన క్షేత్రం కాబట్టి సోమనాథ క్షేత్రంగా పేర్కొనబడింది. సిరి సంపదలకు నెలవైన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు జ్యోతిర్లింగ ఆకారంలో యుగ యుగాల నుంచి భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. మందిర చరిత్రలో లెక్కలేనన్ని సార్లు విదేశీ రాక్షస పాలకుల చేతుల్లో దండయాత్రలను చవి చూసి కూడా ధైర్యంగా, సగర్వంగా నిలబడి భక్తులకు దీవెనలు అందిస్తున్నది. స్కాంద పురాణ వివరణ ప్రకారం దక్ష ప్రజాపతికి చెందిన 27 మంది కుమార్తెలను చంద్రుడికి ఇచ్చి వివాహం చేస్తాడు. ఆ 27 మంది భార్యల్లో రోహిణి అనే ఒక్క దానినే చంద్రుడి అతిగా ఇష్టపడి, మిగిలిన 26 మంది భార్యను నిర్లక్ష్యం చేస్తాడు. ఇలా నిరాదరణకు గురైన 26 మంది భార్యకు తమ తండ్రి దక్షుడితో మొరపెట్టుకుంటారు. మామ దక్షుడు తన అల్లుడు చంద్రుడిని మందలించినా చంద్రుడి ప్రవర్తనలో మార్పు కనిపించదు. దీనితో కోపోద్రిక్తుడైన దక్షుడు తన అల్లుడైన చంద్రుడిని క్షయ రోగగ్రస్తుడు కమ్మని శపిస్తాడు. దీనితో చంద్రుడు క్రమం క్షీణించడంతో ప్రకృతి ఔషధాలు, పుష్పాలు వికసించడం ఆగి పోతుంది. దీనిని గమనించిన సమస్త రోగులు బ్రహ్మని ప్రార్థించగా ఆయన మహామృత్యుంజయ మంత్రానుష్టానంతో శంకరున్ని ఆరాధించమని చంద్రుడితో చెబుతాడు. చంద్రుడు చేసిన తపస్సుతో ప్రసన్నుడైన శంకరుడు ప్రత్యక్షమై చంద్రుడిని రోగ విముక్తుడిని చేస్తాడు. దీనితో కృష్ణ పక్షంలో చంద్రకళ రోజు రోజుకు తగ్గుతూ, శుక్ల పక్షంలో దినదినం పెరుగుతుంది. శాపవిముక్తి పొందిన చంద్రుడు పరమానందతతో పరమేశ్వరుడికి స్వర్ణ దేవాలయం నిర్మించినట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. నాటి నుంచి చంద్రుడి కోరిక మేరకు సోమనాథ జ్యోతిర్లింగరూపంలో పార్వతీ సమేతంగా వెలసి భక్తులను, ముఖ్యంగా కుష్టు రోగులను కటాక్షిస్తున్నాడు ఆ పరమేశ్వరుడు. అనంతర కాలంలో శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాన్ని 'రావణబ్రహ్మ' వెండితో పునర్ నిర్మించగా, ద్వాపర యుగంలో 'శ్రీ కృష్ణుడు' చంపదు చెక్కలతో నిర్మించినట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత 'రాజా భీమ్‌దేవ్' ఈ ఆలయాన్ని రాతితో పునర్నిర్మించాడని గమనించాలి.

భారతీయ ఆత్మగౌరవానికి ప్రతీక:
సృష్టిలో తొలి జ్యోతిర్లింగం కావడంతో దీనికి ప్రత్యేక గుర్తింపు దక్కింది. సోమనాథేశ్వరుడు చెప్పే శివతత్వం...పునరుత్థానం. రాజకీయపరంగా ఇదొక దేశ సమగ్రతకు చిహ్నం. ఆధ్యాత్మికంగా ఇది మృత్యువుపై గెలిచిన అమరత్వం. సామాజికంగా పడి లేచిన భారతీయ జీవన విధాన కెరటం. సత్యాన్ని ఎన్నిసార్లు అణచివేసినా, మళ్లీ వెలుగులోకి వచ్చిన తీరు అద్భుతమైన దైవ నిర్ణయం. సోమనాథ్ ఆలయం కేవలం గుడి మాత్రమే కాదని, భౌగోళికంగా దక్షిణ ధ్రువానికి నేరుగా ఉన్న "గేట్ వే" అని భావించాలి. దాడులు, ప్రకృతి విపత్తులను తట్టుకుంటూ నిలబడిన సోమనాథుడి తేజస్సు మానవాళి శాంతియుత జీవనానికి పునాదులు వేయాలని కోరుకుందాం. సముద్ర హోరు, చంద్రుల్ని వెన్నెల, శివుని ధ్యానం - ఈ మూడింటి కలయికగా నిలిచిన సోమనాథ మందిరం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రహస్య ఆధ్యాత్మిక కేంద్రంగా పేరొందడం సముచితమైన దైవ నిర్ణయంగా భావించాలి. సనాతన సంస్కృతి స్వాభిమానానికి చిరస్థాయిగా నిలిచిన ప్రతీక మన సోమనాథ జ్యోతిర్గింగం, భారతీయ ఆత్మగౌరవానికి ప్రతీక. సనాతన సంప్రదాయ వైభవం, భారతీయ సంస్కృతి పునర్జాగరణం.

పర్యావరణ హితమైన మందిరాల్లో 'నెట్-జీరో కార్బన్' కాలుష్య రహిత క్షేత్రంగా సోమనాథ ఆలయం తన ప్రత్యేకతను చాటుకుంటున్నది. ప్రతి ఏటా దాదాపు కోటి మంది భక్తులు దర్శించే సోమనాథ క్షేత్రానికి స్వర్ణయుగం ప్రారంభం అయినట్లు విశ్వసిస్తున్నారు. అజేయ శక్తికి తొలి చిహ్నం అయిన సోమనాథ మందిరం "మరు-గుర్తు శైలి"లో జరిగింది.

జై సోమవాథ్ : జై పరమేశ్వర్ : జై జ్యోతిర్లింగ్.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఆత్మ రక్షణకు కరాటే దోహదం

**ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి**
**క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే దొరకడం అదృష్టం సినీ నటుడు సుమన్**
**పటాన్ చెరులో అట్టహాసంగా ముగిసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 10వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు**
**విజేతలకు సినీ నటుడు సుమన్ తో కలిసి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**







**పటాన్ చెరు** :ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థినిలు, మహిళలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని, దీని ద్వారా మానసిక ప్రశాంతత శారీరక ధారుఢ్యత లభిస్తుందని సినీ నటుడు సుమన్ అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని భారతరత్న పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సౌజన్యంతో లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక పదవ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హీరో సుమన్ మాట్లాడుతూ.. క్రీడల పట్ల ఆసక్తి కలిగి నిరంతరం క్రీడల అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దొరకడం పటాన్ చెరు నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు సహకారం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. తాను విద్యార్థి దశ నుండి మార్షల్ ఆర్ట్స్ ని నేర్చుకోవడం ప్రారంభించామని, 50 సంవత్సరాలు గడిచిన ఇంకా ఆసక్తి తగ్గలేదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, షకీల్, రామ్మోహన్, వినోద్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇంటర్ మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచెయ్యాలి

**పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**




**ఏలూరు, మే 11..** జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ఇంటర్ మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అన్నారు. జిల్లాలో 32 సెంటర్లలో 14,573 విద్యార్థులు హాజరు అవుతున్నారని అందుకు అనుగుణంగా అధికారులను, సిబ్బందిని నియమించాలని, మౌళిక సదుపాయాలను ఏర్పాట్లు చెయ్యాలన్నారు. మొదటి సంవత్సరం జనరల్ అభ్యర్థులు 7,595, వొకేషనల్ అభ్యర్థులు 1,132 మొత్తం 8,727 అభ్యర్థులని తెలిపారు. రెండవసంవత్సరం జనరల్ అభ్యర్థులు 4,739, వొకేషనల్ అభ్యర్థులు 1,107 మొత్తం 5,846 మంది అభ్యర్థులని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్, స్మార్టు వాచ్, కాలిక్యు లేటరు, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీటిని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పరీక్షలు నిర్వహణలో ఏదైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించి పూర్తిచెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐవో) కూరపాటి యోహాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, జిల్లా ప్రజా రవాణాధికారి యస్.కె.షబ్నమ్, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, సంబంధిత శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# అర్జీదారులతో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాలి

**ఒక్కసారి వచ్చిన అర్జీ రెండవ సారి వస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాము.**
**పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో వచ్చిన అర్జీలు 273.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**




**ఏలూరు, మే 11.** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటిలు ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు పరిష్కారంపై లబ్ధిదారులు సంతృప్తి స్థాయి పెరిగే విధంగా పరిష్కారం ఉండాలని అన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే అందుకు గల కారణాన్ని లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు ఇవ్వాలన్నారు.
అందిన అర్జీలలో కొన్ని.
విజయవాడ రూరల్ ఎనికేపాడు గ్రామానికి కు చెందిన కె.ఆర్.కోటేశ్వర రావు తన దరఖాస్తులో తనకు జంగారెడ్డిగూడెం మండలం వేగవరం లో 100 చదరపు గజాలు స్థలం కొనుగోలు చేసానని, రిజిస్టర్ ఆఫీస్ నుండి ఈసీ తీసుకుని ఎటువంటి అన్యాక్రాంతం జరిగి ఉండలేదని నిర్ధారించుకుని క్రయం పొందానని, పి.ఏ.ఆర్.ఏ.ఎస్. కంపెనీ వారు మూడవ పార్టీ రిజిస్ట్రేషన్స్ విషయంపై విచారణ చేసి రద్దు చేయమని జిల్లా రిజిస్ట్రార్, ఏలూరు వారికి లేఖ ద్వారా కోరగా, తనకు నోటీసు ఇచ్చారని, తనకు న్యాయం చేయాలనీ కోరారు, నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామనివాసి కొప్పర్తి ఒలేశ్వరిదేవి పెద్దింట్లమ్మ గుడి వద్దగల లే-అవుట్లో నా స్థలానికి చూపించు, స్వాధీనం చెయ్యాలని కోరారు, చింతలపూడి మండలం చింతలపూడి గ్రామ నివాసి దుగ్గిరాల దీప్తి మా భూమి సర్వేలో లోపాలు ఉన్నాయని సరిచెయ్యాలని కోరారు, కుక్కునూరు మండలం పుల్లప్పగూడెం గ్రామానికి చెందిన కుంజ ముత్తయ్య మా పల్లెకు చెందిన రెండు ఎకరాలు స్మశాన వాటిక అక్రమనకు గురైందని, విచారణ చేసి తగు న్యాయం చెయ్యాలని కోరారు, చాట్రాయి మండలం ఆరుగల్లుపేట చెందిన సాధు బాబురావు ఇంటి విద్యుత్తు కోసం డిడి తీసి విద్యుత్తు శాఖ చుట్టూ తిరుగు చున్నానని, ఇంటి విద్యుత్తు కనెక్షన్ ఇప్పించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి. నాంచారయ్య, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం - వట్లూరులో 15న జాబ్ మేళా: పోస్టర్‌ను ఆవిష్కరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**(దుగ్గిరాల), మే 11.** .నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ ఎస్ డి సి ) ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన జరగనున్న జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. పెదపాడు మండలం వట్లూరులోని టిటిడిసి (టీటీడీసీ) సెంటర్‌లో ఈ నెల 15వ తేదీన నిర్వహించే ఈ జాబ్ మేళాలో 14కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. మొత్తం 1020 పైగా ఉద్యోగ ఖాళీలకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, పదవ తరగతి నుంచి బీటెక్ వరకు విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హత కలిగిన అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 8184887146, 9502798793 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి ప్రవీణ్ గారు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులకు అభినందనలు:
ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సామూహిక కీబోర్డ్ ప్లేయింగ్ కార్యక్రమంలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబర్చిన పెదవేగి మండలం పినకడిమి గ్రామానికి చెందిన తాటికొండ శృతి జ్యోతిక, తాటికొండ సంజయ్‌లను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. వారిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



ప్రజల నుంచి వినతుల స్వీకరణ:
అనంతరం క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలను కలిసి, వారి సమస్యలపై వినతులు స్వీకరించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో పలువురు కూటమి నాయకులు, అధికారులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి పలు కార్యక్రమాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.

# రాత్రిపూట రాగి వైర్లు దొంగతనాలు చేస్తున్న 7 మంది నిందితుల అరెస్ట్



**రేణిగుంట మే 11** తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ (క్రైమ్స్) ఆర్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో, రేణిగుంట రూరల్ సీఐ ఎం. మంజునాథ్ రెడ్డి నేతృత్వంలో గాజులమండ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతున్న 7 మంది నిందితులను అరెస్ట్ చేశారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రమరెడ్డిపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కంపెనీలో జరిగిన రాగి వైర్లు, కాపర్ బస్ బార్లు మరియు ఇతర కాపర్ సామగ్రి చోరీ ఘటనకు సంబంధించి నమోదైన జతీ.చీశీ.40/2026 ఖ/వవఎ 331(4), 305(ఆ) దీచీూ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. సీసీటీవీ ఫుటేజ్, టోల్ ప్లాజా వివరాలు మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో కేసును ఛేదించిన పోలీసులు తమిళనాడు రాష్ట్రానికి చెందిన క్రింది 7 మంది నిందితులను అరెస్ట్ చేశారు.

1. అనిత (27), భర్త: మణికందన్, సంపత్ నగర్, వేలూరు, తమిళనాడు
2. సరసు (55), భర్త: పళని, సంపత్ నగర్, వేలూరు, తమిళనాడు
3. హిందు ఏ సిందు (32), భర్త: వెండన్, సంపత్ నగర్, వేలూరు, తమిళనాడు
4. ఇల్లవారాసి ఏ అమ్ము జనిఫా (38), భర్త: రాజన్, సంపత్ నగర్, వేలూరు, తమిళనాడు
5. మణికండన్ (28), తండ్రి: ముత్తుకుమార్, శాన్బాకం గ్రామం, వేలూరు జిల్లా, తమిళనాడు
6. ఆనందబాబు ఏ ఆనంద్ ఏ సోట్ట (36), తండ్రి: సెల్వరాజ్, పెరియార్ దిడిల్నగర్, వేలూరు, తమిళనాడు
7. కుమార్ శబరి ఏ సచిన్ (22), తండ్రి: సురేష్ కుమార్, కంచలపేట, వేలూరు, తమిళనాడు

పై నిందితులను తిరుపతి నగరంలోని బ్లిస్ హోటల్ సమీపంలోని గుజిరి షాప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు దొంగతనం చేసిన సొత్తును అమ్ముకొని ఖర్చు చేసి, మళ్లీ దొంగతనాలకు పాల్పడేందుకు వచ్చినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును ఛేదించడంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమర్థవంతంగా పని చేసిన గాజులమండ్యం సీఐ ఎం.మంజునాథ్ రెడ్డి, ఎస్ఐ కుమారి ఎస్. హరీష, హెడ్ కానిస్టేబుల్ మణి, పీసీలు దామోదరం, టి. గోపి, మణి, రాజశేఖర్, మహేంద్ర, శివకుమార్ మరియు హోంగార్డ్ మురళిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## టీ నర్సాపురం బుర్రంపాలెం గ్రామాలలో కేసులు విధించిన చింతలపూడి ఎక్సైజ్ శాఖ అధికారులు.




**ఏలూరు జిల్లా** :డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఒ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఒ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు శ్రీ. కె.వి.యన్.ప్రభు కుమార్ , డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారి , ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య గారు ఆదేశాల ప్రకారం చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరముల కొరకు దాడులు నిర్వహించగా టి. నర్సాపురం మండలం బొర్రంపాలెం పాలెం గ్రామానికి చెందిన వీరమల్ల వెంకన్న అను వ్యక్తి వద్ద నుండి (10) డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు స్వాధీన పరుచుకుని ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనది అలాగే టి.నర్సాపురం మండలం లోని బొర్రంపాలెం, తిరుమలదేవిపేట గ్రామము ల నుండి వీరమళ్ళ వెంకన్న , కుపాల కృష్ణవేణి లను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ టి నర్సాపురం వారి ఎదుట హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారు 129 BNSS చట్టం ప్రకారం వారు సత్ప్రవర్తన కలిగి ఉండుటకు గాను బైండ్ ఓవర్ బాండ్ ను విధించారు అలాగే టి నర్సాపురం మండలంలో గల పలు మద్యం దుకాణాలలో తనిఖీలు చేసి సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలు స్కాన్ చేసి విక్రయాలు జరుపుట గురించి అవగాహనా కల్పించినారు మరియు రికార్డులు/ మద్యం స్టాకును తనిఖీ చేసినారు. ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , జె. జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

## అనారోగ్యంతో ఉన్న టిడిపి కార్యకర్తను పరామర్శించిన టిడిపి నాయకులు.



**శెట్టూరు మండలం మే 11**
శెట్టూరు మండలంమాకోడికి గ్రామంలో ఉన్న టిడిపి కార్యకర్త అయినటువంటి వడ్డే ఈరన్న అనారోగ్యంతో బాధపడుతున్న అతని మండల నాయకులు గ్రామ నాయకులు మండల కన్వీనర్ TR .తిప్పేస్వామి ఖ .గురుప్రసాద్ పెరుగు రామరాజు అలాగే మాకోడికి గ్రామం సీనియర్ నాయకులు కార్యకర్తలు పరామర్శించడం జరిగింది.

## స్ఫూర్తి దివ్యాంగుల సేవా కమిటీ సేవలు స్ఫూర్తిదాయం.

**జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ పంపిణీ చేశారు ...**



**ఏలూరు, మే 11** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరం ప్రాంగణంలో సోమవారం స్ఫూర్తి దివ్యాంగుల సేవా కమిటీ ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ కు వచ్చిన ప్రజలకు సుమారు 600 చల్లని మజ్జిగ ప్యాకెట్లను జిల్లా జాయింటు కలెక్టరు అర్జీదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు స్ఫూర్తి దివ్యాంగుల సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించుట అభినందనీయమని అన్నారు. ప్రజలకు సేవ చెయ్యడం బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఒక మంచి అలవాటుగా చేసుకోవాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.దేవరాజు, గౌరవ అధ్యక్షులు ఏ.కృష్ణ భాస్కర్, కార్యదర్శి కె.ఏసుబాబు, తదితర కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వక్ బోర్డు ద్వారా “తాలిం ఏ హునర్ “ కార్యక్రమం




**జగయ్యపేట్ట నియోజకవర్గం మే 11**
జగయ్యపేట్ట పట్టణంలోని ఈరోజు న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వక్ బోర్డు ద్వారా “తాలిం ఏ హునర్ “ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పేద ముస్లిం పిల్లలు ఇంటర్మీడియట్ ఎంపీ సీ(జేఈఈ.ఈఏసీఈటీ), వీఐపీసీ(ఎన్ఈఈటీ) విద్య తోపాటు ఉచిత వసతి భోజనం కల్పించి వారిని ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది. కావున నియోజకవర్గ పేద ముస్లిం 10వ తరగతి 75%తో పాసైన విద్యార్థులు ఈనెల 12వ తారీకు లోపు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 17వ తారీకు టాలెంట్ టెస్ట్ ఉంటుందని తెలిపారు, టాలెంట్ టెస్ట్ ద్వారా ద్వారా విద్యార్థులను ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. కావున నియోజవర్గ ముస్లిం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సయ్యధాన్వర్,, మత పెద్దలు ఖాదర్ బాబా, దర్గా ప్రెసిడెంట్ రఫీ, అస్లాం ఇతర నాయకులు పాల్గొన్నారు

## వర్షపు నీరు వృథా కాకుండా తెగిపోయిన కాలువ మరమ్మత్తులకు గ్రామస్తుల కృషి -- పరిశీలించిన బీజేపీ మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి



**అనంతపురం** జిల్లా శింగనమల మండలం ఈస్ట్ నరసాపురం గ్రామంలో రుషింగమయ్య కొండపై నుంచి వచ్చే వర్షపు నీరు ఈస్ నరసాపురం కుంటకు వెళ్లే కాలువ తెగిపోవడంతో వర్షపు నీరు భారీగా వృథా అవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కాలువ దెబ్బతినడంతో కుంటలోకి నీరు చేరకపోవడం వల్ల భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గుర్తించిన బీజేపీ మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి గ్రామస్తులతో కలిసి కాలువను పరిశీలించారు. వర్షపు నీరు వృథా కాకుండా కుంటలోకి చేరే విధంగా కాలువకు మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం అవసరమైన మెటీరియల్‌ను గ్రామస్తుల సహకారంతో తోలించి మరమ్మత్తు పనులు నిర్వహించడం జరుగుతోందన్నారు. కాలువ పునరుద్ధరణ పూర్తయితే వర్షపు నీరు నేరుగా ఈస్ నరసాపురం కుంటలోకి చేరి భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడటంతో పాటు రైతులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామాభివృద్ధి, నీటి సంరక్షణ కోసం అందరూ కలిసి ముందుకు రావడం అభినందనీయమని బొమ్మన ఓబిరెడ్డి పేర్కొన్నారు.

# గోల్డెన్ డకౌట్లలో ముందు వరుసలో కోహ్లీ



ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఆడిన తొలి బంతికే కోహ్లీ పెవిలియన్‌కు చేరుకున్నాడు. దీపక్ చాహర్ బౌలింగ్‌లో రాజ్ బవా క్యాచ్ అందుకోవడంతో ఔట్ అయ్యాడు. దీంతో విరాట్ కోహ్లీ నిరాశగా పెవిలియన్ బాట పట్టాడు. ఐపీఎల్ చరిత్రలో కోహ్లీకి ఇది 12 డకౌట్ కాగా.. 8వ గోల్డెన్ డకౌట్ కావడం గమనార్హం. ఇక ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు గోల్డెన్ డకౌట్ అయిన జాబితాలో కోహ్లీ మూడవ స్థానంలో నిలిచాడు. ఇక ఈ జాబితాలో రషీద్ ఖాన్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. అతడు 12 సార్లు గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తరువాత గ్లెన్ మాక్స్‌వెల్ ఉన్నాడు. అతడు 10 సార్లు గోల్డెన్ డకౌట్ అయ్యాడు.అయితే 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో రన్ మెషిన్ విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్లు కావడం ఇది రెండో సారి మాత్రమే. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లోనూ కోహ్లీ రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. అంతకముందు 2022 ఐపీఎల్ సీజన్‌లో లక్నో, సన్ రైజర్స్ పై వరుస మ్యాచ్‌ల్లో కోహ్లీ డకౌట్లు అయ్యాడు.

# ఊర్విల్ పటేల్ అరుదైన రికార్డు



ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక అద్భుతం చోటుచేసుకుంది. చెన్నై సూపర్ సింగ్స్ యువ ఆటగాడు ఊర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. నేడు చెన్నై వేదికగా లక్నో సూపర్ జయంట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. దీంతో సురేష్ రైనా పేరిట ఉన్న పదేళ్ల రికార్డును సమం చేశాడు. రైనా 2014లో పంజాబ్ మీదనే 13 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఇప్పుడు ఊర్విల్ అదే ఘనత సాధించడం విశేషం. మైదానం నలుమూలలా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతూ ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈ ఇన్నింగ్స్ చూసిన అభిమానులు ఆశ్చర్యంలో మునిగిపోయారు. పవర్ ప్లే సమయంలోనే ఊర్విల్ తన బ్యాట్ పవర్ ఏంటో చూపించాడు. గ్రౌండ్‌లో ప్రతి బంతిని బౌండరీకి పంపుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన అద్భుతమైన హిట్టింగ్ తో స్టేడియం మొత్తం హోరెత్తిపోయేలా చేశాడు. లక్నో బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విరుచుకుపడ్డాడు. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 8 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. పవర్ ప్లే ముగియకముందే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేలంలో తక్కువ ధరకు అమ్ముడైన ఈ ఆటగాడు ఇప్పుడు సంచలనంగా మారాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు.గతంలో సురేష్ రైనా 2014లో పంజాబ్ మీదనే కేవలం 13 బంతుల్లో యాభై పరుగులు చేశాడు. దశాబ్ద కాలంగా ఆ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. ఇప్పుడు ఊర్విల్ పటేల్ రైనాతో కలిసి ఉమ్మడి రికార్డును నెలకొల్పాడు. ఐపీఎల్ లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన రికార్డు యశస్వి జైస్వాల్ (13 బంతులు) పేరిట ఉంది. కెఎల్ రాహుల్ 14 బంతుల్లో ఈ ఘనత సాధించాడు.

# భువనేశ్వర్ అరుదైన ఘనత



ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. ముంబైతో ఆదివారం రాత్రి జరిగిన సీజన్ 54వ మ్యాచ్‌లో భువీ అదరగొట్టాడు. తద్వారా 19 ఏళ్ల టోర్నీ చరిత్రలో కేవలం రెండోసారి మాత్రమే నమోదైన ఒక అద్భుతమైన రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. భువీ కేవలం రికార్డు మాత్రమే కాదు, ఎన్నటికీ చెరిగిపోని ఫీట్ లిఖించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో 6 సార్లు 3 వికెట్ల హాల్ సాధించిన రెండో బౌలర్‌గా ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ నిలిచాడు. అంతకుముందు ఈ ఘనతను 2021లో హర్షల్ పటేల్ మొదటిసారి సాధించాడు. అయితే హర్షల్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం భువీకి ఉంది. ఎందుకంటే ఆర్సీబీ ముంబైపై తన 11వ లీగ్ మ్యాచ్ ఆడింది. జట్టు మరో 3 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో భువీ కేవలం ఒక్కసారి 3 వికెట్ల హాల్ సాధిస్తే హర్షల్ పటేల్ రికార్డును బద్దలు కొట్టవచ్చు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో భువీ 4 ఓవర్లలో కేవలం 23 పరుగులు మాత్రమే ఇవ్వగా, ఎకానమీ 5.80గా ఉంది. ముంబైతో మ్యాచులో 4 వికెట్లు తీయడం ద్వారా భువీ పర్పుల్ క్యాప్‌ను మరోసారి అందుకున్నాడు. భువీ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లలోని 11 ఇన్నింగ్స్‌ల్లో 15.28 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు. ఇందులో అత్యుత్తమ ప్రదర్శన 4/23గా ఉంది. ఆయన ఎకానమీ 7.46గా ఉంది. భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే.. ఇప్పటివరకు భువీ టోర్నీలో 201 మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌లలోని 201 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్‌లో 26.17 సగటుతో 219 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో అత్యుత్తమ ప్రదర్శన 5/19గా ఉంది. భువీ ఇప్పటికే 2 సార్లు 5 వికెట్ల హాల్ సాధించగా.. ఆయన ఎకానమీ 7.67గా ఉంది. భువనేశ్వర్ 2011 నుండి ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం రాయ్‌పూర్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, తెలుగు స్టార్ తిలక్ వర్మ (57) అర్ధశతకంతో నిర్ణీత ఓవర్లలో 166 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లతో రాణించి 'పర్పుల్ క్యాప్' కైవసం చేసుకున్నాడు.

# ముంబై ఇండియన్స్‌కు హార్దిక్ పాండ్యా గుడ్ బై..



ముంబై ఇండియన్స్‌లో ఏం జరుగుతోంది.. కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిజంగానే గాయపడ్డాడా.. లేదా కావాలనే గత రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడా.. మేనేజ్‌మెంట్‌తో విభేదాల రావడంతో టీమ్‌ను వీడాలని నిర్ణయించుకున్నాడా.. ఈ ప్రశ్నలకు బలాన్ని చేకూర్చేలా ముంబై ఇండియన్స్ అకౌంట్‌ను అన్‌ఫాలో చేసి.. కొన్ని గంటల తర్వాత మళ్లీ ఫాలో చేయడం చర్చనీయాంశంగా మారింది. తన సోషల్ మీడియా ఖాతాల్లో ముంబై ఇండియన్స్‌కు చెందిన పోస్టులను మొత్తం డిలీట్ చేశాడు. గత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన ముంబై.. ఈసారి దారుణమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో కింది నుంచి రెండోస్థానంలో ఉంది. ఆడిన 11 మ్యాచ్‌ల్లో కేవలం మూడు విజయాలు మాత్రమే సాధించింది. ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకుంది. మొదటి మ్యాచ్‌ను విజయంతో ఆరంభించినా.. ఆ తరువాత టీమ్ పూర్తిగా గాడి తప్పింది. రోహిత్ శర్మ గాయం కారణంగా నాలుగు మ్యాచ్‌లు దూరం కావడం.. బుమ్రా వికెట్లు తీయకపోవడం.. సూర్యకుమార్ యాదవ్ పూర్ ఫామ్‌లో ఉండడం.. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలో పాండ్యా విఫలమవ్వడం.. జట్టు ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈ సీజన్‌లో పాండ్యా మూడు మ్యాచ్‌ల్లో ఆడలేదు. పాండ్యా స్థానంలో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో పాండ్యాపై వార్తలు మొదలయ్యాయి. వచ్చే సీజన్‌కు పాండ్యా మరో జట్టులోకి వెళతాడని ప్రచారం మొదలుపెట్టారు. తన మాజీ టీమ్ గుజరాత్ టైటాన్స్‌లోకి మళ్లీ వెళ్లిపోతాడని రూమర్లు అంటూ స్టార్ చేశారు. హెడ్ ఆశిష్ నెహ్రూకు కాల్ చేసి.. 'నెహ్రా.. జీ నేను వచ్చేస్తున్నా..' అన్నాడని ట్రోల్స్ చేస్తున్నారు. హార్దిక్ పాండ్యా గాయంపై ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే కీలకమైన అప్‌డేట్ ఇచ్చారు. పాండ్యా వెన్నునొప్పి సమస్యతో బాధపడుతున్నాడని.. వైద్య బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడని వెల్లడించారు. అతని ఫిట్‌నెస్ విషయంలో జట్టు యాజమాన్యం ఎలాంటి రిస్క్ తీసుకోవాలనుకోలేదని.. అందుకే ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌కు అతనికి విశ్రాంతినిచ్చినట్లు తెలిపారు. అతని పరిస్థితిని బట్టి వచ్చే మ్యాచ్‌కు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



# కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్: కృనాల్ పాండ్యా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై ఆ జట్టు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్ అని కొనియాడాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 2 వికెట్లతో స్టన్నింగ్ విక్టరీ అందుకుంది.కృనాల్ పాండ్యా(46 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 73) అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ ఆర్సీబీని కృనాల్ ఆదుకున్నాడు.ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కృనాల్ పాండ్యా గతేడాది కూడా ఈ తరహా మ్యాచ్ ఒకటి ఆడినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో తనకు అండగా విరాట్ కోహ్లీ ఉన్నాడని గుర్తు చేసుకున్నాడు. టీమిండియాకు ఆడటమే తన లక్ష్యమని, అందుకోసం తీవ్రంగా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చాడు.' గతేడాది కూడా మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు మేం 25 పరుగులకే 3 వికెట్లు కోల్పోయాం.

అప్పుడు కూడా నేనే బ్యాటింగ్‌కు వచ్చాను. కానీ ఆ మ్యాచ్‌లో నా ముందు ఒక 'GOAT' నిలబడి ఉన్నాడు. అతని పేరే విరాట్ కోహ్లీ. విరాట్ కోహ్లీ మరో ఎండ్‌లో ఉన్నప్పుడు పనులు చాలా సులువు అవుతాయి. అతను మైదానంలోకి తీసుకువచ్చే ఆరా, శక్తి మరేదానితోనూ సరితూగవు.

# ఒత్తిడి మా వరుస ఓటములకు కారణం



పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించకపోవడం తమ వరుస ఓటములకు కారణమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఐపీఎల్ వంటి టోర్నీల్లో ఓటములు సహజమని, కానీ ఎంత త్వరగా పుంజుకుంటామనేదే ముఖ్యమని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. టాస్ సందర్భంగా మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ధర్మశాల పిచ్ ఎలా ఉంటుందో ఆడే వరకు తెలియదన్నాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. ఈ వికెట్ మీద ఆడితే తప్ప ఇది ఎలా స్పందిస్తుందో నాకు తెలియదు. కాబట్టి ఏ పరిస్థితి ఎదురైనా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. వ్యక్తిగతంగా.. పాయింట్స్ టేబుల్ గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు.ఈ సీజన్ అంతా మనం పాటిస్తున్న చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి. మనపై మనకు నమ్మకం ఉండాలి. ప్రతీ ఆటగాడు మ్యాచ్‌లు గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. గత రెండు మ్యాచ్‌ల్లో మా జట్టులో లోపించింది ఏంటంటే.. సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించలేకపోవడం. ఈ టోర్నీలో ఎత్తుపల్లాలు సహజం. కానీ మనం ఎంత త్వరగా పుంజుకుని అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామన్నదే ముఖ్యం. లాకీ ఫెర్గూసన్‌కు చిన్న గాయం కావడంతో అతని స్థానంలో బెన్ ద్వార్షుయిస్ జట్టులోకి వచ్చాడు.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. టాస్ గెలిచిన అక్షర్ పటేల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ గురించి తెలుసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. మాకు ప్రస్తుతం కలిసి వస్తున్న ఏకైక విషయం టాస్ గెలవడం. 12 మ్యాచ్‌ల్లో 9 సార్లు టాస్ గెలిచాం. ప్రస్తుతం మా పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో కీలక సమయాల్లో మేం వెనుకంజలో నిలిచాం. అలాగని మేం మరీ దారుణమైన క్రికెట్ ఆడలేదు. ప్లే ఆఫ్స్ చేరడానికి మాకు అవకాశాలు ఉన్నాయి. కానీ మేం దాని గురించి ఆలోచించడం లేదు. మా ఆటను మేం ఆడాలనుకుంటున్నాం. ఇతరులపై ఆధారపడకుండా.. మాదైన శైలిలో క్రికెట్ ఆడాలనుకుంటున్నాం. ఫలితం ఏదైనా సరే ఒక జట్టుగా స్వీకరిస్తాం. గెలిచినప్పుడు మేం ఎంజాయ్ చేస్తం. ధర్మశాలలో ఇది హై-స్కోరింగ్ గ్రౌండ్. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు స్వింగ్ లభిస్తుంది. మేం మొదట బౌలింగ్ చేస్తే పిచ్ ఎలా ఉంటుందో ఒక అవగాహన వస్తుంది.

# ప్రియాన్ష్ ఆర్యపరుగుల విధ్వంసం



ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా పంజాబ్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే, ప్రియాన్ష్ ఆర్య రూపంలో తన నిర్ణయం ఎంత తప్పో అతనికి వెంటనే అర్థమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన ఆర్య, తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం ఆరు ఓవర్ల లోపే ఢిల్లీ బౌలింగ్ విభాగాన్ని చిన్నాభిన్నం చేశాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ప్రియాన్ష్ ఆర్య ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో పవర్ ప్లే (తొలి 6 ఓవర్లు) ముగియకముందే అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన భారతీయ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ 4 సార్లు ఈ ఘనత సాధించి అగ్రస్థానంలో ఉండగా, ప్రియాన్ష్ 3 సార్లతో రెండో స్థానంలో నిలిచాడు.మ్యాచ్ ఆరంభమైన మొదటి బంతికే సిక్సర్ కొట్టడం ప్రియాన్ష్‌కు ఇది కొత్తేమీ కాదు. 2025 సీజన్‌లో ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో తొలి బంతిని స్టాండ్స్‌కు పంపిన ఆర్య, ఇప్పుడు స్టార్క్ బౌలింగ్‌లోనూ అదే పునరావృతం చేశాడు. ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ తొలి బంతికే అత్యధికంగా 4 సార్లు సిక్సర్లు బాదిన రికార్డు యశస్వి జైస్వాల్ పేరిట ఉండగా, ప్రియాన్ష్ ఆర్య ఇప్పటికే 3 సార్లు ఈ ఫీట్ సాధించి అతనికి చేరువయ్యాడు. గత సీజన్‌లో పంజాబ్ జట్టు ఫైనల్ వరకు వెళ్లడంలో ప్రియాన్ష్ ఆర్య కీలక పాత్ర పోషించాడు. ఈ ఏడాది కూడా ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌తో కలిసి అతను అందిస్తున్న ఆరంభాలు జట్టును పట్టికలో అగ్రస్థానానికి చేరుస్తున్నాయి. కేవలం వేగంగా ఆడటమే కాకుండా, నిలకడగా పరుగులు సాధిస్తూ పంజాబ్ కింగ్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ నిజం చేస్తున్నాడు.

# ది లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్



తమిళనాడు ముఖ్యమంత్రిగా నటుడు విజయ్ ప్రమాణస్వీకారం చేయగా, ఈ కార్యక్రమానికి ఆయన రూమర్డ్ గర్ల్‌ఫ్రెండ్, నటి త్రిష కృష్ణన్ హాజరవడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. నిన్న చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ వేడుక తర్వాత త్రిష సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన తన ఫొటోలను షేర్ చేస్తూ, "ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది" అని క్యాప్షన్ ఇచ్చారు. ఈ క్యాప్షన్ వారిద్దరి మధ్య ఉన్న సంబంధంపై జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూర్చింది.
వేడుక కోసం త్రిష సీఫామ్-గ్రీన్ రంగు చీరలో, బంగారు వర్ణం మోటిఫ్స్ ఉన్న బ్లౌజ్‌తో సంప్రదాయబద్ధంగా ముస్తాబయ్యారు. తలలో తెల్లటి గజ్రా, ఎరుపు రాళ్లతో కూడిన ఆభరణాలతో ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. కాగా, విజయ్, త్రిష తమిళ చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన జోడీలలో ఒకటి. గతంలో 'గిల్లీ', 'తిరుపాచ్చి', 'ఆతి', 'కురువి', ఇటీవల వచ్చిన 'లియో' వంటి చిత్రాల్లో కలిసి నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.
కొంతకాలంగా వీరిద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తోందని సోషల్ మీడియాలో ఊహాగానాలు వస్తున్నప్పటికీ, ఇద్దరూ ఎప్పుడూ స్పందించలేదు. విజయ్ విడాకుల పిటిషన్‌కు సంబంధించిన వార్తలు బయటకు వచ్చిన తర్వాత ఈ వదంతులు మరింత ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తున్న చారిత్రక ఘట్టానికి త్రిష హాజరుకావడం, ఆ తర్వాత ఇప్పుడు ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది.



# మోదీని కలిశా.. నా జన్మ ధన్యమైంది

## : తనికెళ్ల భరణి ఎమోషనల్ పోస్ట్


ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి ప్రధాని నరేంద్ర మోదీపై తనకున్న అభిమానాన్ని చాటుతూ చేసిన ఓ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మోదీలో తనకు రాముడు, కృష్ణుడు వంటి మహనీయులు కనిపిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.
ఈ సందర్భంగా భరణి తన పోస్టులో "నేను రాముణ్ణి చూడలేదు, కృష్ణుణ్ణి చూడలేదు, ఆదిశంకరుల్ని చూడలేదు, వివేకానందుణ్ణి చూడలేదు. అంటే చూడలేము కూడా. కానీ, వాళ్లందరి అంశలతో ఉన్న మోదీ గారిని చూశాను, ముట్టుకున్నాను, చేతిని ముద్దెట్టుకున్నాను. నా జన్మ ధన్యం" అని పేర్కొన్నారు. తాను చూడని దైవ స్వరూపాలను, మహనీయుల అంశలను ప్రధాని మోదీలో చూశానని భరణి అభిప్రాయపడ్డారు. కేవలం ఆయన్ను చూడటమే కాకుండా, తాకడం, ఆయన చేతిని ముద్దాడటం ద్వారా తన జీవితం సార్థకమైందని ఆయన తన భావోద్వేగాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం తనికెళ్ల భరణి చేసిన ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# వారణాసికి బయలుదేరుదాం

## హీరోయిన్ ప్రియాంక ఆసక్తిక పోస్ట్



ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# మెగా మేనియాకు తెరలేచింది!

## 'పెద్ది' ట్రైలర్ డేట్ ఫిక్స్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేయడంతో సోషల్ మీడియాలో సందడి మొదలైంది.
'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఒక రోజు ముందుగా, అంటే జూన్ 3న ప్రీమియర్ షోలు కూడా ప్రదర్శించనున్నారు. విభిన్నమైన కథాంశంతో, భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మరోసారి అదే ఫార్ములాతో అనిల్



టాలీవుడ్‌లో కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన డైరెక్టర్ అనిల్ రావిపూడి మరోసారి తన స్పీడ్ ప్లానింగ్‌తో ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అవుతున్నారు. విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ మల్టీస్టారర్ మూవీకి సంబంధించిన తాజా సమాచారం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. జులై నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుండగా, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ వేగంగా కొనసాగుతున్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌ను అనిల్ రావిపూడి గత సినిమాల మాదిరిగానే అత్యంత వేగంగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడన్న వార్తలు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాకు సంగీతాన్ని జీవీ ప్రకాష్ కుమార్ అందించనున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్స్ దాదాపు పూర్తయ్యాయని, పాత్రల డిజైనింగ్‌తో పాటు షూటింగ్ ప్లానింగ్ కూడా క్లియర్‌గా సిద్ధమైందని టాక్ వినిపిస్తోంది. జులైలో షూటింగ్ ప్రారంభించి నవంబర్ లేదా డిసెంబర్ నాటికి టోటల్ షూట్ కంప్లీట్ చేయాలనే టార్గెట్‌తో టీమ్ ముందుకు వెళ్తోందట. ఒక కమర్షియల్ మల్టీస్టారర్ సినిమాను కేవలం ఐదు నుంచి ఆరు నెలల్లో పూర్తి చేయాలనుకోవడం చిన్న విషయం కాదు. అయితే అనిల్ రావిపూడి వర్కింగ్ స్టైల్‌ను పరిశీలిస్తే ఇది అసాధ్యంగా కనిపించడం లేదు. గతంలో కూడా ఆయన చాలా తక్కువ సమయంలో సినిమాలను పూర్తి చేసి రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రధాన బలం ఫన్ ఎలిమెంట్స్ అని తెలుస్తోంది. స్క్రిప్ట్ స్టేజ్ నుంచే ఎంటర్‌టైన్మెంట్ అద్భుతంగా వర్కౌట్ అయిందని, డైలాగ్స్‌తో పాటు సిచ్యువేషనల్ కామెడీ కూడా సినిమాకు మెయిన్ ఎట్రాక్షన్ గా నిలుస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా వెంకటేష్ కామిక్ టైమింగ్, కళ్యాణ్ రామ్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిసొస్తే తెరపై కొత్త తరహా ఎంటర్‌టైన్మెంట్ కనిపించే అవకాశముందని అభిమానులు భావిస్తున్నారు. అనిల్ రావిపూడి స్టైల్‌కు తగ్గట్టుగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూనే మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునేలా కథను డిజైన్ చేసినట్టు టాక్. ఇక ఈ ప్రాజెక్ట్ వేగంగా పూర్తవుతుండటంపై ఇండస్ట్రీలో మరో ఆసక్తికర చర్చ కూడా జరుగుతోంది. సాధారణంగా మల్టీస్టారర్ సినిమాల్లో డేట్స్ మేనేజ్‌మెంట్, ఆర్టిస్టుల కాల్షీట్స్, ప్రొడక్షన్ స్కేల్ కారణంగా షూటింగ్ ఎక్కువ కాలం పడుతుంది.

# విశ్వంభర పై భారీ అంచనాలు

## రెండు పార్టులుగా విడుదల అంటూ పుకార్లు



మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరపై మరోసారి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. చాలా కాలం క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా, పలు కారణాలతో వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, 'విశ్వంభర'ను కూడా రెండు భాగాలుగా తీసుకురావాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే ఈ వార్తలపై దర్శకుడు వశిష్ట తాజాగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'రెండు పార్ట్స్‌గా వస్తున్న విశ్వంభర' అంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఓ పోస్టుకు స్పందించిన ఆయన.. 'అవునా.. నిజమా?' అంటూ వెటకారంగా రిప్లై ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే ఆలోచన లేదనే విషయం స్పష్టమైంది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినప్పటికీ, విడుదల మాత్రం ఇంకా ఆలస్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో జరుగుతున్న విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా మొత్తం విజువల్ ఫాంటసీ ప్రపంచం నేపథ్యంలో తెరకెక్కుతుండటంతో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి స్వయంగా వీఎఫ్ఎక్స్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతి ఫ్రేమ్‌పై జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం 'హను-మాన్' ఫేమ్ గౌర హరిని కూడా రంగంలోకి దింపినట్లు సమాచారం. మొత్తానికి 'విశ్వంభర' సాధారణ ఫాంటసీ చిత్రం కాకుండా, తెలుగు ప్రేక్షకులకు భారీ విజువల్ విందుగా నిలవబోతుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

--------------

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com